నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
మంగళవారం అక్టోబర్ 8, 2024 www.navatelangana.com

డీపీఆర్వోను కలిసిన 'బానోత్ వెంకట్‌నాయక్'

నవతెలంగాణ-ములుగు



ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలలో ట్రైబల్ జర్నలిస్ట్‌లకు ప్రాధాన్యం కల్పించాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో పని చేస్తున్న ట్రైబల్ జర్నలిస్టుల వివరాలను డీపీఆర్వోకు అందజేశారు. ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలలో ట్రైబల్ జర్నలిస్ట్‌లకు ప్రాధాన్యం కల్పించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ ములుగు జిల్లా అధ్యక్షుడు, బానోత్ వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకులోత్, శరత్ ఉపాధ్యక్షుడు భూక్య సునీల్, సహాయ కార్యదర్శి, భూక్యా వేణుగోపాల్, ట్రైబల్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



బొగ్గులవాగుపై డ్యామ్ నిర్మించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రవీందర్

నవతెలంగాణ-ములుగు

బొగ్గుల వాగుపై డ్యామ్ నిర్మించినట్లయితే 20, గ్రామాలకు సాగునీరు అందిచవచ్చునని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. మండలంలోని కన్నాయిగూడెం గ్రామంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యండి అమ్జద్‌పాషా అధ్యక్షతన సోమవారం జరిగిన సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిపిఐ గ్రామ శాఖను ఏర్పాటు చేసుకోవడం వల్ల పోరాటాలకు పునర్జీవం వస్తుందన్నారు. డ్యాం సాధించే వరకూ సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని కోరారు.అనంతరం గ్రామ శాఖను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా వాసం రమేష్, సహాయ కార్యదర్శిగా ధనసరి సారంగపాణి, సభ్యులుగా పాయం నీలక్క, పాయం పాపయ్య, దబ్బకట్ల బాబు, దబ్బకట్ల లక్ష్మయ్య, పాయం స్వామి, ధనసరి సాంబయ్య, దబ్బకట్ల రవి,యాట రఘు, యాట సహదేవ్‌లను ఎన్నుకోన్నారు.



అన్నదానం మహాదానం

నవతెలంగాణ-ములుగు

అన్నదానం మహాదానమని మాజీ ఎంపీపీ గంధ్ర కోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారికి ఆకుపచ్చని వస్త్రాలతో అలంకరణ చేశారు. అనంతరం ములుగు మాజీ ఎంపీపీ గంధ్ర కోట శ్రీదేవి సుధీర్ యాదవ్‌ల కుమారుడు జశ్వంత్ జన్మదినం సందర్భంగా చండీయాగంలో పాల్గొని పూజలు నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహించి భక్తులకు వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బండారి మోహన్ కుమార్ అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి కమిటీ సభ్యులు గట్ల సత్యనారాయణ దొంతి రెడ్డి వాసుదేవా రెడ్డి కొత్త సురేందర్ గట్ల శ్రీనివాస్ రెడ్డి ఆవుల ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి ,కుమార్ జక్కుల సాంబయ్య ,నిరంజన్ జేస్వంత్ మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్కార పరిష్కారానికి ప్రజావాణి

ప్రజావాణికి 26 దరఖాస్తులు.

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది దరఖాస్తు దారుల వద్ద నుండి అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావుతో కలిసి స్వీకరించారు. ఆ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 26 దరఖాస్తులు రాగా 13 భూ సమస్యలకు సంబంధించినవి 2 ఉపాధి కల్పించుటకు, 3 లోన్లు మంజూరు కోరుతూ, 8 ఇతరములు వచ్చినవని వారు తెలిపారు.



కార్యక్రమంలో డిసిఎస్ఓ షహ ఫైసల్ హుస్సేని, డిఎం డిసిఎస్ఓ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని సర్వాపురం గ్రామంలో రజక కుటుంబానికి చెందిన బండి సాంబయ్య, గుండ్ల ముత్తిలింగం అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా ఇరువురి పార్థివ దేహాలకు ములుగు జిల్లా రజక సంఘం నాయకులు హాజరై వారి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకుంటూ వారి కుటుంబాలకు ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా రజక సంఘం నాయకులు పావురాల బిక్షపతి, గుమ్మడెల్లి లక్ష్మణ్, నాంపెల్లి స్వామి, ములుగు మండల ఉపాధ్యక్షుడు గూడెల్లి ఓదెలు, రజక నాయకులు వైనాల సదానందం ,ఎన్నిండ్ల విజేందర్, చంద్రగిరి రఘు, ములుగు మండల మహిళ అధ్యక్షురాలు బండి అరుణ, సభ్యులు వైనాల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై టివిఆర్ సూరి

నవతెలంగాణ-మంగపేట



దసరా సెలవులకి ఊర్లకు వెళ్లే ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై టివిఆర్ సూరి అన్నారు. చోరీల నియం త్రణకు పాటించా ల్సిన నియ మాలపై సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఊర్లకు వెళ్లేవారు తమ ఇంట్లో ఉన్న నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను భద్రంగా దాచుకోవాలని సూచించారు. వీలైతే బ్యాంకు లాకర్లో పెట్టుకోవాలన్నారు. తాము ఊరు వెళ్లే విషయం ఇంటి పక్కన వారికి తెలిపి పరిసరాలను గమనించాలని చెప్పాలని వీలైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవడం ఉత్తమన్నారు. ద్విచక్ర వాహనాలను కారులను తమ ఇంటి పరిసరాలలోనే ఉంచాలని రోడ్లపై పెట్టకూడదని సూచించారు. తమ ప్రాంతంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే 100కు డయల్ చేసి తెలపాలని కోరారు.

ఉపాధికోసం వచ్చి వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-గీసుగొండ

ఉపాధి కోసం వచ్చిన మహారాష్ట్ర చెందిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన టెక్స్‌టైల్‌లోని కిటెక్స్ కంపెనీలో చోటు చేసుకుంది. ఎస్సై కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దిలీప్ పరుశురాం (63) మహారాష్ట్ర చంద్రాపూర్ జిల్లాకు జిల్లాకు చెందిన వ్యక్తిని ప్రదీప్ ఠాకూర్ అనే వ్యక్తి గత నెల 27న టెక్స్‌టైల్ పార్కులోని కిటెక్స్ కంపెనీలో పని చేసేందుకు తీసుకొని రాగా 28న ఉదయం చాయ్ తాగడానికి బయటకి వెళ్లి తిరిగి రాలేదని ప్రదీప్ ఠాకూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కుమార్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వరంగల్-ములుగు
మంగళవారం అక్టోబర్ 8, 2024

ఏనుమాముల మార్కెట్‌కు దసరా సెలవులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు దసరా పండగ సందర్భంగా గురువారం నుండి ఆదివారం వరకు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు ఉంటాయని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల సోమవారం తెలిపారు. గురువారం (ఈనెల 10న) దుర్గాష్టమి పండుగ, శుక్రవారం మహార్నవమి, శనివారం విజయదశమి ఆదివారం విజయదశమి పండగ మరుసటి రోజు మొత్తం వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు ఉన్నట్లు ఆమె తెలిపారు. తిరిగి సోమవారం (ఈనెల 14న) నుండి మార్కెట్‌లో క్రయవిక్రియలు పున ప్రారంభమవుతాయని నిర్మల తెలిపారు. కాబట్టి రైతు సోదరులు సెలవు దినాలలో తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించి ఇబ్బందులు పడవద్దని కోరారు.

చెక్ డ్యాంకు శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తా

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

ఆకేరు వాగు చెక్ డ్యాం నిర్మాణానికి శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో సోమవారం ఆకేరు వాగును పరిశీలించారు. ఆకేరు వాగు గత ఏడాది వరదలకు, కోతలకు గురైన క్రమంలో సొంత నిధులతో తాత్కా లికంగా చెక్ డ్యాం మం మ్మత్తు పనులు చేయించారు. అనంతరం ఆయన మాట్లా డారు. చెక్ డ్యాంకు శాశ్వత నిర్మాణ పనుల నిమిత్తం త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర, జిల్లా, వర్ధన్నపేట మండల, పట్టణ, గ్రామ, స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎమ్మెల్యే

వర్ధన్నపేట మున్సిపల్ 7వ వార్డు భవానికుంట తండాకు వెళ్లే మార్గంలో నూతనంగా ఇండియన్ ఆయిల్, పెట్రోల్ బంక్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను బంక్ యాజమాన్యం శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బేతం నరసింగరావు కుమార్తె శ్రుతి అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, నాయకులు మన్నె బాబురావు, హరిబాబు, రామంచ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు నిలిపేయాలి

- వరంగల్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-కాశిబుగ్గ



పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణ కాండను నిలిపి వేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. న్యూడెమోక్రసీ నాయకుడు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శులు మేకల రవి, సీహెచ్ రంగయ్య ఎంసిపిఐ (యు), న్యూ డెమోక్రసీ, లిబరేషన్ పార్టీ, ఎస్‌యుసిఐ, ఆర్‌ఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల ప్రతినిధులు గోనె కుమారస్వామి, బండి కోటేశ్వర రావు, అక్కినపల్లి యాదగిరి, గంగాధర్, వల్లందాస్ కుమార్, హకీమ్ నవీద్ మాట్లాడారు. గాజా ప్రాంతంలో పాలస్తీనా ప్రజలపై గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయిల్ దాడులు మొదలు పెట్టిందని, పాలస్తీన ప్రజలపై దాడులు నిలిపివేయాలని అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం అమెరికా ఇజ్రాయిల్ అనుకూల విధానాలను విడనాడాలని నినాదాలు చేశారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ చేపట్టిన యుద్ధంను ఆపేయాలని ప్రపంచ న్యాయస్థానం కోరినప్పటికీ బేఖాతర్ చేస్తుందని అన్నారు. సంవత్సర కాలంగా పాలస్తీనా ప్రజలపై దాడులు చేస్తోందని మండిపడ్డారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాలస్తిన ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి ఇజ్రాయిల్ అమెరికాకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు నర్రా ప్రతాప్, గన్నారపు రమేష్, ఎలకంటి రాజేందర్, సుంచు జగదీష్, ఎండి బషీర్, సత్యనారాయణ, ఆరూరి కుమార్, పనాస ప్రసాద్, సంగి ఏలేందర్, దుర్గయ్య, ప్రసంగి, చిలువేరు సుస్మిత, హరిబాబు, ఎస్ కే పాషా, కంది రవి పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

జీపీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య

నవతెలంగాణ-వరంగల్



గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర చాగంటి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలు ప్రభుత్వ లెక్కల ప్రకారం 52,000మంది గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యోగులు పని చేస్తుందన్నారని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనుల లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు లేకుండా ఆరోగ్యాలకు హాని కలగకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు చాలా ఏండ్ల నుండి విధులు నిర్వహిస్తున్న నేటికీ పని భద్రత కల్పించడం లేదన్నారు.

ఇచ్చిన హామీ మేరకు ధాన్యంపై

రూ.500 బోనస్ చెల్లించాలి

సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లేఖ

నవతెలతంగాణ-నర్సంపేట



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన ధ్యాన్యంపై రూ.500 బోనస్ చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డికి పెద్ది లేఖ రాసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంపై రూ.500లు బోనస్ చెల్లిస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింద న్నారు. నాడు క్వింటా ధాన్యంపై రూ.2183 మద్దతు ధరకు రూ.500 బోనస్ విడుదల చేస్తామని చెప్పి నేడు కేవలం సన్న రకంపై రూ.2820 మద్దతు ధరపై మాట తప్పుతోందని విమర్శించారు. ట్రేడర్‌లు ఇప్పటికే పచ్చి వడ్లను తేమ శా తం పరిగణంలోకి తీసుకోకుండానే రూ.2600 నుంచి రూ.3వేల వరకు మార్కె ట్‌లో విక్రయిస్తున్నారని తెలిపారు. బోనస్‌తో కలుపుకొని కొనుగోలు చేసినా ధాన్యంపై రూ2820 మాత్రమే ధర వస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మకం చేస్తే రైతులు క్వింటాపై రూ.200లు నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తీసుకోవడం లేదనే సాకుతో బోనస్‌ను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇప్పటికే ఒక సీజన్‌లో రైతు భరోసాను ఎగ్గొట్టిందన్నారు. ఇప్పటికైనా బోనస్ చెల్లించడంలో కొర్రీలు మానుకొని బేషరతుగా రైతులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని డి మాండ్ చేశారు. రుణ మాఫీ 50 శాతం మందికి కూడా వర్తింపజేయకుండనే పూర్తిగా చేశామని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. ఈ చర్యలను ఏ మాత్రం ఉపేక్షించేదిలేదని, ఇప్పటికైనా క్రాప్ బుకింగ్ పోర్టర్‌లో వచ్చే దిగు బడిలో ప్రతి క్వింటాల్‌కు రూ.500 రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. లేదంటే పోరాడి ప్రభుత్వం కండ్లు తెరిపిస్తామని హెచ్చరించారు.

బ్యాంక్ కార్యకలాపాలపై అవగాహన

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని నంద్యాలతండాలో యూనియన్ బ్యాంకు కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం కొమ్మాల యూనియన్ బ్యాంక్ మేనేజర్ సర్వేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఫైనాన్స్ లిటరసీ కౌన్సిలర్ జిల్లా కోఆర్డినేటర్ టి భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రవేశపెట్టిన సాంఘిక సామాజిక భద్రత కలిగిన ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకంలో 19నుండి 50ఏండ్ల వరకు గల వ్యక్తులు రూ 436, ప్రధానమంత్రి జీవన్ సురక్ష పథకంలో రూ 201చెల్లిస్తే సహజ మరణానికి కూడా రెండు లక్షల రూపాయలు నామినికి అందజేస్తారని తెలిపారు. ఆడపిల్లలను సుకన్య యోజన పథకంలో చేర్పించి వడ్డీలు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్, బ్రహ్మాచారి, శ్రీకాంత్, మౌనిక పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు ఓటరు జాబితాలు సిద్ధం

కుల గణనకు ముందా.. తరువాత.. గ్రామస్థాయిలో గందరగోళం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయంలో గ్రామస్థాయిలో గందరగోళం నెలకొంది. కులగణనకు ముందు నిర్వహిస్తారా ? లేక కులగణన పూర్తయ్యాక నిర్వహిస్తారా ?అనే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వడం లేదు. దీంతో ఇప్పటికే రంగంలోకి దిగిన స్థానిక నేతలు గ్రామాల్లో పావులు కదుపుతున్నారు. రిజర్వేషన్లు ఎలా వుండనున్నాయన్న విషయంలోనూ లెక్కలు వేసుకుంటున్నారు. పంచాయతీల గత పాలకవర్గం ఫిబ్రవరి మాసాంతంతో ముగిసింది. ఈ క్రమంలో నాటి నుండి గ్రామస్థాయి నేతలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ? అని ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలుత పంచాయతీ ఎన్నికలను సత్వరమే నిర్వహించాలని భావించినా, కులగణనకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామినిచ్చినందునా కులగణన తరువాత ఎన్నికలు నిర్వహించాలా ? ముందు నిర్వహించాలా ? అనే విషయంలో పార్టీ వర్గాల్లో మీమాంస నెలకొంది. దీంతో ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6జిల్లాల్లో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాలను సిద్ధం చేశారు. గతంలో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాలు వరంగల్, హన్మకొండ జిల్లాలుగా మారడమే కాకుండా ఈ రెండు జిల్లాల్లో పలు మండలాలను అటు, ఇటుగా మార్చివేశారు. దీంతో గత పంచాయతీ ఓటర్ల సంఖ్యకు తాజా ఓటర్ల సంఖ్యను పోల్చి చూసే అవకాశం లేకుండాపోయింది. హన్మకొండ జిల్లా గతంలో వరంగల్ అర్బన్ జిల్లాగా వున్నప్పుడు గ్రామీణ ప్రాంతానికి చెందిన కేవలం 7మండలాలు మాత్రమే వుండేవి. తాజాగా వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండ జిల్లాగా మారాక 12మండలాలుగా పెరగడం గమనార్హం. వరంగల్ అర్బన్ జిల్లాలో పంచాయతీ ఓటర్లు 1లక్షా95వేల398 మంది ఓటర్లుండగా, హన్మకొండ జిల్లాలో తాజాగా పంచాయతీలలో ఓటర్లు 3 లక్షల 65 వేల 832 మంది ఓటర్లున్నారు.



ఓటరు జాబితాలు సిద్ధం

శాసనసభ ఎన్నికల నాటి ఓటరు జాబితాలనే ప్రమాణికంగా తీసుకొని జాబితాలు సిద్ధం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేనాటికి మళ్లీ ఓటరు నమోదు కార్యక్రమం జరుగనుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక చేర్పులు, మార్పులతో మలివిడత జాబితాను రూపొందించి డ్రాఫ్ట్‌ను విడుదల చేస్తారు.

కుల గణనకు ముందా..? తరువాత..?

2021లో చేయాల్సిన జనాభ గణనను కేంద్ర ప్రభుత్వం కరోనా మహమ్మారి విజృంభించడంతో చేయలేకపోయింది. ఇప్పటికీ కేంద్రం జనాభ గణనను చేపట్టలేదు. ఇదిలావుంటే కులగణను ఎంత త్వరితగతిన పూర్తి చేయాలని భావించినా సుమారు 3నెలలు పట్టే అవకాశమున్నట్లు పంచాయతీ అధికారులు చెబుతున్నారు. దీంతో కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటేనే పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వచ్చే అవకాశముంది.

మాస్టర్ ట్రైయినర్లకు శిక్షణ..?

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా జిల్లాల పంచాయతీ అధికారులు ఇప్పటికే మాస్టర్ ట్రెయినర్ల జాబితాలను ఎన్నికల సంఘానికి పంపించారు. తొలుత త్వరితగతిన మాస్టర్ ట్రెయినర్లకు శిక్షణ తరగతులు నిర్వహించి ఆయా జిల్లాల్లో డివిజన్‌స్థాయిలో శిక్షణ తరగతులను నిర్వహించాలని భావించినా ఇప్పటి వరకు ఎలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభం కాలేదు. వీరికి శిక్షణ పూర్తయితేనే గ్రామపంచాయతీ స్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎన్నికలపై శిక్షణనిచ్చే అవకాశముంది.

నేతల ఎదురుచూపులు..

పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ కోసం గ్రామస్థాయి నేతలు ఎదురు చూస్తున్నారు. 2024 ఫిబ్రవరిలో పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిశాక 7నెలలు గడిచినా నేటికీ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై స్పష్టత రాలేదు. దీంతో ఇప్పటికే గ్రామస్థాయిలో ఎన్నికల్లో బరిలోకి దిగడానికి ఉవ్విళ్లూరుతున్న నేతలు అయోమయంలో పడ్డారు. ఈ ఏడాదిలోపు ఎన్నికలు జరిపే అవకాశం లేదని పలువురు రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. 2025జనవరిలో లేదా ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశముందని పలువురు భావిస్తున్నారు. అదే జరిగితే అప్పటికీ మున్సిపాల్టీల పదవీకాలం కూడా పూర్తయ్యే అవకాశముంది. 2024జూలై నాటికి ఎంపిటిసిలు, జడ్పీటిసిల పదవీకాలం కూడా ముగిసింది. స్థానిక ప్రజా ప్రతినిధులు లేకుండానే గత కొన్ని నెలల పాటు క్షేత్రస్థాయిలో పాలన గందరగోళంగా మారింది.

పార్టీకి మోహన్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



సీపీఐ(ఎం) సీనియర్ దివంగత నాయకులు బద్దం మోహన్‌రెడ్డి పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో మోహన్‌రెడ్డి సభ గొంది రాజేష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా మోహన్‌రెడ్డి మృతికి సంతాప సూచకంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోహన్‌రెడ్డి తన జీవితకాలం కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమై పని చేశారని, పార్టీలో క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. రైతాంగ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు పొదిల చిట్టిబాబు, మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, కోటి కృషారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బద్దం లింగారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు వల్లపు రాజు పురుషోత్తంరెడ్డి, అంబాల మురళి, పోషాలు, యానాల ధర్మారెడ్డి, క్యాతం సూర్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మంచాల కవిత, శాఖ కార్యదర్శులు కందుల రాజేశ్వరి, శ్రీరామోజు సువర్ణ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

10మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ఏడుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. సిసిఎస్ వరంగల్ ఇన్‌స్పెక్టర్ ఎ.మహేందర్‌ను గీసుగొండ స్టేషన్‌హౌజ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న జి బాబులాల్‌ను వరంగల్ టాస్క్‌ఫోర్స్ సిఐగా బదిలీ చేశారు. టాస్క్ ఫోర్స్ సిఐ ఎస్. రవికుమార్‌ను కెయుసి సిఐగా బదిలీ చేశారు. అక్కడ పని చేస్తున్న బి. సంజీవ్‌ను వరంగల్ సిఎస్‌బిగా బదిలీ చేశారు. సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఒ రమేష్‌ను మామునూరు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేయగా, అక్కడ పనిచేస్తున్న ఎం. రవికుమార్‌ను మల్టీజోన్ 1 ఐజిపికి అటాచ్ చేశారు. ఇంతేజార్‌గంజ్ సిఐ ఎం. శివకుమార్‌ను సిసిఎస్ వరంగల్‌కు బదిలీ చేశారు. సిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ జి. సీతారెడ్డిని హన్మకొండ ట్రాఫిక్ సిఐగా, అక్కడ పని చేస్తున్న ఎంఎ షకూర్‌ను ఇంతేజార్‌గంజ్ సిఐగా బదిలీ చేశారు. జె. వెంకటరత్నంను మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు.

మార్క్సిజమే...ఆయన ఊపిరి

- కడ వరకూ ఎర్రజెండా వీడని వ్యక్తి
- పలు పోరాటాలకు నాయకత్వం
- పార్టీలో ప్రత్యేక గుర్తింపు
- మండలంలో పార్టీ ఎదుగుదలకు కృషి
- ఆశయాన్ని నమ్ముకున్న ఆదర్శ కామ్రేడ్ గుర్రం వెంకటేశ్వర్లు
- అన్న బాటలో తమ్ముడు పుల్లారావు
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జీవీ 14వ వర్ధంతి





నవతెలంగాణ-వెంకటాపురం

పేదల సమస్యలపై పోరాటాలే ఆయన ఊపిరి.. కడవరకు ఎర్రజెండావీడని వ్యక్తి గుర్రం వెంకటేశ్వర రావు. పేదల పక్షపాతి. ఎన్నో ఆటంకాలు ఎదురైన పేదల హక్కుల పరిరక్షణ కోసం, సాధన కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి. ఒక దశలో తనకున్న వ్యాపారాలను పక్కనపెట్టి పార్టీలో కొనసాగాలని జిల్లా, డివిజన్ కమిటీ ఆదేశాల మేరకు ఉద్యమాల ఊపిరిగా పేదల పక్షాన పోరాటం సాగించారు. మార్క్సిజమే ఆయన ఊపిరి. ఎర్ర జెండా అంటే ఆయనకు ఇష్టం. నిస్వార్థంగా పార్టీ క్రమ శిక్షణకు లోబడి పని చేసిన వ్యక్తి గుర్రం వెంకటే శ్వర్లు. సామాజిక సేవ దృక్పథంతో ప్రజలకు అంకి తమై ఎస్సీ, ఎస్టీ, నిరుపేద, కార్మికుల సామాజిక హ క్కుల కోసం కృషి చేసి ఆదర్శంగా నిలిచారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో పుట్టిన గుర్రం వెంకటేశ్వర్లు వ్యవసాయ పనులపై వెంకటాపురం వచ్చారు. వ్యాపార దోపిడీకి వ్యతిరేకంగా రైతుగా స్థిరపడాలని అనుకున్నారు. ఆయన కూలీల పక్షాన నిలబడ్డారు. ఆలుబాక. వీరభద్రవరం, రామ చంద్రాపురం, వీఆర్‌కేపురం, మరికాల, వెంకటా పురం గ్రామాల్లో ఉన్న భూస్వాములు, ధనిక రైతులు కూలీలకు తక్కువ కూలి ఇచ్చేవారు. కూలీలకు కనీస వేతనం అమలు చేయాలని జరిగిన సమ్మెలు, పోరాటాలకు నాయకత్వం వహించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. పార్టీ కోసం తనకున్న వ్యాపారాలను పక్కన పెట్టాలని పార్టీ ఆదేశిస్తే క్రమశిక్షణతో వ్యాపారాలను వదులు కున్నాడు. పార్టీ నిర్మాణానికి కట్టుబడి పని చేసి నిస్వార్థంగా పార్టీ క్రమశిక్షణకు లోబడి కార్యకర్తల పక్షాన పోరాడారు. కార్యకర్తలు, నాయకులతో ఐకమత్యంగా ఉంటూ మెలిగే వారు. పార్టీలో ఉన్న చిన్న చిన్న అభిప్రాయ బేధాలు వచ్చినప్పుడు వాటిని రూపు మాపడంలో ఒక సమన్వయకర్తల పని చేశారు. డీవైఎఫ్ఐ యువజన సంఘం నాయకుడిగా పనిచేస్తూ పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ 2006 నుంచి 2009 వరకు పార్టీ మండల కార్యదర్శిగా పని చేశారు. 2010లో ఆయన గుండెపోటుతో మృతి చెందారు. జీవీ మృతి పార్టీకి, ప్రజా సంఘాలకు తీరంలోటని చెప్పవచ్చు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించిన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఆయన స్మారక స్థూపాన్ని నిర్మించారు. ఆ స్థూపాన్ని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. 2010నుంచి నేటి వరకు అక్టోబర్ 8న తన తమ్ముడు గుర్రం పుల్లారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, వర్ధంతి సభను నిర్వహించుకుంటారు.

జీవి వర్ధంతి సభకు.. భద్రాద్రి, ములుగు జిల్లా నాయకులు..

అమరజీవి గుర్రం వెంకటేశ్వర్లు 14వ వర్ధంతి సభను మంగళవారం నిర్వహించినట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా కార్యకర్తలతో పాటు కార్యకర్తలు, నాయకులతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బి రెడ్డి సాంబశివ, గ్యానం వాసు, ములుగు జిల్లా కార్యదర్శి వర్గ, కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి వర్గ, కమిటీ సభ్యులు హాజరవుతున్నారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న జీవి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి, అనంతరం ర్యాలీ గా సభా వేదిక వద్దకు చేరు కోనున్నట్టు తెలిపారు. జీవి 14వ వర్ధంతి సభకు ఆ పార్టీ మండల నాయకులు, కార్య కర్తలు, సానుభూతిపరులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అన్న ఆశయ సాధనలో తమ్ముడు..

తన అన్న గుర్రం వెంకటేశ్వరరావు బాటలోనే తన తమ్ముడు గుర్రం పుల్లారావు సైతం పయనిస్తున్నారు. వెంకటాపురం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. తనకు సీపీఐ(ఎం) అంటే ఎనలేని ప్రేమ, అభిమానం. ఆ పార్టీకి సానుభూతిపరుగా ఉంటూ పార్టీకి తనవంతు సేవలను అందిస్తూ తన అన్న బాటలోనే పయనిస్తున్నారు. 14ఏండ్లుగా పార్టీ మండల నాయకుల సహకారంతో తన అన్న గుర్రం వెంకటేశ్వరరావు వర్ధంతి సభను ఘనంగా నిర్వహించేందుకు దోహదపడుతున్నారు.

ఆర్‌ఎంపీ వైద్యం వికటించి మహిళ మృతి

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఊరట్టం కాలనీ (కొత్తూరు) గ్రామానికి చెందిన (ఏబీపీఎం) కుర్రి రత్నకుమారి (45) ఓ ఆర్‌ఎంపి వైద్యం వికటించడం వల్ల మృతిచెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కుర్రి రత్నకుమారి (అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్) జ్వరం రావడంతో గత నాలుగు రోజుల నుంచి నార్లాపూర్ గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి వైద్యుడు రాజ్‌కుమార్ వద్దకు వెళ్లి వైద్యం పొందుతున్నారు. ఆదివారం సాయంత్రం జ్వరం ఎక్కువగా రావడంతో మళ్లీ ఆయన దగ్గరికి వెళ్లారు. ఆయన పరీక్షలు నిర్వహించి డెంగ్యూ జ్వరం వచ్చిందని చెప్పి, ఒక సెలేన్ బాటిల్ పెట్టి అందులో రెండు ఇంజక్షన్లు వేశాడు. అది అయిపోయిన అనంతరం మళ్లీ ఒక సెలైన్ బాటిల్ పెట్టి మళ్లీ రెండు ఇంజక్షన్లు కలిపాడు. దీంతో రత్నకుమారి పరిస్థితి విషమంగా మారింది. రత్నకుమారి పరిస్థితి గమనించి, వెంటనే ములుగు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి వైద్యులు సెలైన్ బాటిల్‌లో ఏ ఇంజక్షన్లు వేశాడు, ఏం వైద్యం చేశాడో తెలుసుకోవడానికి ఆ ఆర్‌ఎంపీకి ములుగు ఏరియా హాస్పిటల్ వైద్యులు ఫోన్ చేశారు. ఆయన అందుబాటులోకి రాలేదు. ఆయన ఫోన్ కలవకుండా పెట్టుకున్నాడు. ఆమె పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మెరుగైన వైద్యం గురించి ఎంజీఎంకు 108ద్వారా తరలించారు. తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే రత్న కుమారి మృతిచెందింది. రత్నకుమారికి ఒక కొడుకు భాస్కర్, ఒక కూతురు ఉన్నారు. కాగా రత్నకుమారి భర్త పదేండ్ల క్రితమే మృతి చెందాడు. ఆమె మృతితో ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలారు. వారి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్‌ఎంపి వైద్యుడిపై చర్యలు తీసుకుంటాం : జిల్లా వైద్యాధికారి అప్పయ్య

ఆర్‌ఎంపి వైద్యం వికటించి మృతి చెందిన విషయంలో ములుగు జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్యను వివరణ అడగగా వారి కుమారుడు కుర్రి భాస్కర్ ఫిర్యాదు చేశారని, ఆర్‌ఎంపి వైద్యునిపై చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఏఎన్‌ఎంల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఐటిడిఏ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)



గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్న ఏఎన్‌ఎంల 8నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ గిరిజన హాస్టల్‌లలో సుమారు అరవై మంది ఏఎన్‌ఎంలు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారని, వీరికి 8నెలల నుండి వేతనాలు అందక కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొన్నదన్నారు. ఆడపిల్లకు బతుకమ్మ పండుగకు కనీసం కొత్త బట్టలు తీసుకోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతధికారులు వెంటనే స్పందించి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హాస్టల్‌లలో మెడికల్ రూమ్, ఫస్ట్ ఏయిడ్ కిట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏఎన్‌ఎంలందరికి యూనిఫామ్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో డిడి పోచం ధర్నా వద్దకు చేరుకొని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రాకు అందజేశారు. స్పందించిన పిఓ పెండింగ్ వేతనాలను త్వరలో ఇప్పిస్తానని ఇసామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండీ దావుద్, దేవేందర్, ఏఎన్ ఎంలు స్వరూప, రాజమణి, శాంత కుమారి, జ్యోతి, స్రవంతి, సుమలత, పల్లవి, ఈశ్వరి, కల్పన, సరస్వతి, సుధారాణి, విజయ కుమారి, గంగ, వినోద, శ్రీలేఖ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL
E.A.NO. 33 OF 2023
IN
E.P.NO. 207 OF 2021

Between:-
Valaboju Srinivas Chary ...Petitioner/DHr
AND
CH. Raju and others ...Respondents/JDrs

NOTICE

TO,
R.4)Chennuri Saritha,D/o.Late Saraiah Age 40 years, Occ: House wife
R.5). Chennuri Kavitha, D/o. Late Saraiah Age: 37 years, Occu: House wife.
Both are R/o H.No 3-15 Punnellu Village, Waradhannapet Mandal, Warangal District.
...Propose party/Respondents/JDrs

Whereas above named petitioner/DHr filed above petition under order XXII rule 4 and rule 50 of C.P.C. and requested the Hon'ble Court to implead the legal heirs of the deceased respondent/JDr as the Respondents in the above Execution Petition, as JDr No. 4 and 5 and the said is petition is posted to **29-10-2024** for your appearance.

Therefore, it is hereby required you to appear in person or through an advocate by duly giving necessary instructions to file counter if any, before the above said court on **29-10-2024 at 10.30 A.M** otherwise the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
CH. CHIDAMBER NATH
DASARI VENKATESH
ADVOCATES
SRI SHIVANANDA LAHARI
H.NO. 11-23-2175, GANESH NAGAR, TEACHER'S COLONY, DESAIPET ROAD,WARANGAL,Cell No.9948433985

నవతెలంగాణ 3

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

మంగళవారం | అక్టోబర్ 08, 2024 | www.navatelangana.com

పర్యావరణహితానికి బట్టసంచులను వాడాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

పర్యావరణ హితానికి క్లాత్ బ్యాగులనే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాలులో మెప్మా ఆధ్వర్యంలో తయారుచేసిన పర్యావరణహిత క్లాత్ బ్యాగులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని, పర్యావరణహితానికి క్లాత్ బ్యాగులనే వినియోగించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో ప్లాస్టిక్‌బాటిళ్ల నియంత్రణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. దీంతో ప్లాస్టిక్ రహిత ప్రాంగణంగా కలెక్టరేట్ ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతీఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో తగ్గించుకొని పర్యావరణహిత బ్యాగులు, ఇతర వస్తువులనే వినియోగించాలన్నారు. పర్యావరణహితం కోసం మెప్మా ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగులను తయారు చేసి అందుబాటు ధరలలో తీసుకురావటం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్‌ఓ వైవీ.గణేష్, ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, మెప్మా అధికారులు రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్యశ్రీ' బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆరోగ్యశ్రీ పథకంలో అందించే శస్త్ర చికిత్సలు, థెరపీల వివరాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకంలో అందించే శస్త్రచికిత్సలు, థెరపిల వివరాలను కలిగిన బుక్‌లెట్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డిఆర్‌ఓ వై.వి. గణేష్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ లలితాదేవి, పరకాల,హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూరు



గ్రామాల్లో ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పుష్పలీల అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని లింగమడుగుపల్లి గ్రామంలో ఆత్మకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. డెంగీ, మలేరియా కేసులు నమోదుకాలేదని జ్వరం 1 కేసు, డయాబెటిక్ 5, బిపి 6 కేసులు గుర్తించి వైద్య సలహాలు సూచనలు అందించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ఎం కందకట్ల సంపత్ హెల్త్‌అసిస్టెంట్ రాజమణి, లక్ష్మి, ఆశ వర్కర్ సుమలత సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డి మెస్ ప్రారంభించిన కుడా చైర్మన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డి మెస్ క్యాటరింగ్ సర్వీసెస్ లను కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి భోజనాన్ని మైమరిపించేలా నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణ, గౌతమి, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ మార్కెట్ వైస్‌చైర్మన్‌గా తిరుపతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా హసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన తంగేళ్లపల్లి తిరుపతి నియమితులయ్యారు. గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కొరకు తిరుపతి చేసిన విశిష్ట సేవలను గుర్తించి అధిష్ఠానం ఆయనను వైస్ చైర్మన్‌గా నియమించింది.వైస్ చైర్మన్ గా తిరుపతితో పాటు మండలానికి చెందిన గౌరీ రాజిరెడ్డి, పల్లె దయాకర్, జాడి రాజీవ్ గాంధీ లను మార్కెట్ డైరెక్టర్ లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు నిమ్మాని శేఖర్‌రావు, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్‌రెడ్డి, నాయకులు తోకల లక్ష్మారెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,తన వెన్నంటే ఉండి నడిచిన తోటి కాంగ్రెస్ కార్యకర్తలందరికీ తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

9న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి మల్లయ్య

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈనెల 9న ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటిఐక్యాంపస్ ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లాఉపాధి కల్పన అధికారి, ఉమ్మడి వరం గల్ జిల్లా నోడల్ అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. భారత్ ఫైనాన్షియల్ ఇన్లుషన్ లిమిటెడ్ కంపెనీలో రుణాల అధికారులుగా పనిచేసేందుకు 50 ఉద్యోగాల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై ద్విచక్ర డ్రైవింగ్ లైసెన్స్ కలిగి 18 నుంచి 28 ఏళ్ల గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని తెలిపారు. అర్హత ఆసక్తి గల యువతి యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో బుధవారం ఉదయం 11గంటలకు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 7893394393 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలను అందించగా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డిలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను ఆయా శాఖల అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 79 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్‌ఓ వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె నారాయణ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గాజాపై ఇజ్రాయిల్ మారణహోమం నిలిపివేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గాజాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మారణహోమాన్ని వెంటనే ఆపాలని సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు బొట్ల చక్రపాణి, కర్రె బిక్షపతిలు అన్నారు. వామపక్ష పార్టీల పిలుపు మేరకు సోమవారం హనుమకొండ అంబేద్కర్‌సెంటర్ వద్ద సీపీఐ, సీపీఐ (ఎం), ఆర్ఎస్‌పీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమో క్రసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా బొట్ల చక్రపాణి, భిక్షపతిలు మాట్లాడుతూ ఏడాదికి పైగా సాగుతున్న భయంకరమైన మిలటరీ దాడుల వల్ల గాజా ప్రజలు దిక్కుతోచని స్థితిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారని భారత్‌తో పాటు ప్రపంచదేశాలు అండగా నిలవాలన్నారు. గాజా జనాభాలో 8శాతం మంది ప్రజలు యుద్ధం వల్ల నష్టపోయారని ఆసుపత్రులు, పాఠశాలలు, దేవాలయాలు జనసమూహాలపై చేసిన దాడులతో41లక్షల మంది మరణిస్తే, మరికొందరు ఆచూకిలేకుండా పోయారని వేదన వ్యక్తం చేశారు. ఇండియా, అరబ్ దేశాలతో పాటు ప్రపంచం పాలస్తీ నియన్లకు అండగా నిలవాలని వారు కోరారు. ప్రపం చంలోనే అత్యంత భయంకరమైన, అనాగరిక మిల టరీ వ్యవస్థను కలిగి ఉన్న ఇజ్రాయిల్ పాలస్తీనియన్ల హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశా రు. ప్రతీ దేశానికి ఒక జాతీయత ఉంటుంది కానీ ఇజ్రాయిల్‌కు మాత్రం ఆ దేశం మిలటరీనే జాతీయత అని ఎద్దేవా చేశారు. ఆయుధ సంపదతో చైనా, భార త్, గల్ఫ్ తదితర దేశాలను తన గుప్పిట్లో పెట్టుకుని పాలస్తీనాతో పాటు పలుపశ్చిమాసియా దేశాలపై మిలటరీ దాడులకు పాల్పడుతున్నదన్నారు.

పాలస్తీనా భూ బాగాన్ని ఆక్రమించుకుని అమెరికా అండదండలతో ఆదేశ ప్రజలపై చేస్తున్న దారుణాలకు అంతులేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గాజావీధులు నిత్యంరక్తంతో తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పాలస్తీనా వాసులు స్వేచ్ఛ కోసం చేస్తున్న పోరాటాలను హమాస్తో ముడి పెట్టి వారిపై పైశాచికదాడులకు తెగబడుతోందని గుర్తు చేశారు. ప్రపంచం ముందు వారిని ఇస్లామిక్ తీవ్ర వాదులుగా ముద్రవేసేందుకు కుట్రలుపన్నుతున్నదని ఆరోపించారు. ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి కౌడ గని శివాజీ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గంగుల దయాకర్‌లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా నేతలు సారంపల్లి వాసుదేవరెడ్డి, జి రాములు, డి.తిరుపతి, వంకుడోత్ వీరన్న, మంద సంపత్, భానునాయక్, అశోక్ స్టాలిన్, మద్దెల ఎల్లేష్, బిక్షపతి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో అభివృద్ధి చూడలేపోతున్న ప్రతిపక్షాలు

- రూ.18వేల కోట్లతో రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూడాలనే చెక్కుల పంపిణీ
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని వరంగల్ నగరంలో చేస్తున్న అభివృద్ధిని ప్రతిపక్షాలు చూడలేక పోతున్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కాజీపేట మండలంలోని 29 మంది షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు మంజూరైన రూ. 2903364లు చెక్కుల రూపేణ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ముందుగానే ఆడబిడ్డల కుటుంబాల్లో పండుగ చూడాలనే ముందుగానే చెక్కులను పంపిణీ చేస్తున్నామని, చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా రైతులకు రూ.18వేల కోట్లతో రుణ మాఫీ చేసింది, ఇంకా రుణవిముక్తి కానీ రైతులకు కూడా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేసిందన్నారు. మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని పలికిన నాయకుడు ఈ రోజు దొంగ మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజలే పక్కన పెట్టిన మమ్మల్ని కాదు అన్నట్టు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యేపేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే పరమావధిగా ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష పార్టీలకు ప్రజల బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వాలు వేలకోట్లు... లక్షలకోట్లు అంటూ సోషల్ మీడియాలో వార్తల్లో, పత్రికల్లో గాలిలో మేడలు కట్టిన మాదిరి చూపెట్టినా కూడా కాంగ్రెస్ పార్టీ ఆచరణలో పెట్టిందన్నారు. దూరదేశాల్లో ఉంటూ కొన్ని చిన్న చిన్న యూట్యూబ్ ఛానల్‌లు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వంపై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయంకు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదుగురికి రూ. 2,00,500లు విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారుల కుటుంబాలకు అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు జక్కుల రవీందర్,మామిండ్ల రాజు, సయ్యద్ విజయ రాజాలి, ఏనుగు మానస రామ్‌ప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, కుమారస్వామి, సుంచు అశోక్, కాంగ్రెస్ నాయకులు, తహసీల్దార్ భావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ నగరంలో చేపల మార్కెట్లను నిర్మించాలి



- మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలి
- జీడబ్ల్యుఎంసీ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-వరంగల్

చేపల మార్కెట్‌లను నిర్మించాలని కోరుతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు తెలంగాణ మత్స్య కారులు, టీఎంకేఎంకేఎస్ మత్స్యకార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది. అనంతరం కమిషనర్‌కు చేపల మార్కెట్ల విషయంపై వినతి పత్రాన్ని అందచేశారు. సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని మత్స్యకారులకు కమి షనర్ హామీఇచ్చారు. అనంతరం టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో ప్రధానంగా హనుమకొం డలోని కాజీపేట బాపూజీనగర్, ఫాతిమా సెంటర్, వడ్డెపల్లి చర్చి, తిరుమల జంక్షన్/అంబేద్కర్ భవన్, పాతబస్‌డిపో, కుమార్‌పల్లి, పెగడపల్లి డబ్బాలు, హసన్‌పర్తి చెరువుకట్ట, వరంగల్ అండర్‌బ్రిడ్జి, కాశిబుగ్గ, దేశాయిపేట తదితర చేపల అడ్డాలో ఏళ్లతరబడి చేపలు అమ్ముకుంటూ వందలాది మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. చేపల అమ్మకమే ప్రధాన జీవనాధారంగా జీవిస్తున్న మత్స్యకారులు/మహిళలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్ల వెంబడి ఫుట్‌పాత్‌లపై మండుటెండల్లో, వర్షంలో, చలిలో, కనీస మౌళిక వసతులైన మరుగుదొడ్డి, మంచినీటి సౌకర్యాలులేకపోయినా, అనేక బెదిరింపులకు గురౌతూ పొట్టకూటి కోసం నానాయాతన పడుతూ మార్కెట్ సౌకర్యం లేక రోడ్డుపై చేపలు అమ్ముకుంటూ జీవిస్తున్నారన్నారు.ఎక్కడైతే మత్స్య కార్మికులు చేపలు అమ్ముకుంటున్నారో అక్కడే చేపల మార్కెట్‌లు నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని గొడుగు వెంకట్ డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణి చేయడంతోనే మత్స్య కారుల అభివృద్ధి జరగదన్నారు. ఉత్పత్తి అయిన చేపలను అమ్ముకోవడా నికి మార్కెట్ సౌకర్యం కూడా కల్పించాలన్నారు. మార్కెట్ సౌకర్యం లేకపోవడం వలన మత్స్యకారులు మళ్లీ దళారులను ఆశ్రయించి దోపిడికి గురవుతున్నారు.

వ్యవసాయమార్కెట్‌ల మాదిరిగానే చేపల హోల్‌సేల్ మార్కెట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2వ అతిపెద్ద నగరమైన వరంగల్ మహానగరం ఈ మహానగరంలో 10ఎకరాల స్థలం కేటాయించి రూ. 50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హోల్‌సేల్ చేపల ఎక్స్‌పోర్టు మార్కెట్‌ను నిర్మిస్తే మత్స్యకారులకు, ఇతర ప్రజలకు ఉపాధి, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా మత్స్య సంపదను ఎగుమతి చేసే అవకాశం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జె. దుర్గయ్య, పిట్టల రవి, జిల్లా కమిటీ సభ్యులు పిట్టల శ్రీలత,మమత, పాలు వనమ్మ, జల్లి వనమ్మ ధనలక్ష్మి, బండి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటను విస్మరిస్తే ఊరుకునేది లేదు

నవతెలంగాణ ధర్మసాగర్

ఏబిసిడి వర్గీకరణలో మాదిగలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను విస్మరిస్తే ఊరుకునేది లేదని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి,అనుబంధ సంఘాల నాయకుల కార్యకర్తల సమావేశం సోమవారం ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే కళ్యాణ్ మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీల ఏ బిసిడి వర్గీకరణ చేయకుండా ఉద్యోగుల భర్తీ చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న సీఎం మొండి వైఖరికి నిరసనగా ఈనెల 9న నిర్వహిస్తున్న ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్నిగ్రామాల నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి, తిప్పారపు మల్లేష్,ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, పుట్ట ప్రశాంత్,నాయకులు, పి హెచ్ పి ఎస్ నాయకులు మాచర్ల బాబు, చిలుక రాజు, చింత సిద్ధిక్,గంగారపు సత్యం, గంగారపు అజిత్, పోలుమారి బాబు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా

- ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట మార్కెట్ యార్డ్ అభివ ద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డును సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. మార్కెట్ యార్డ్‌లో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, డైరెక్టర్లు శానంకుమారస్వామి, వై ద్యుల వెంకట రాజిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, రంగు బాబు పాల్గొన్నారు.

రైతుభరోసా కోసం కలెక్టర్‌కు వినతిపత్రం

ఎల్కతుర్తి : రైతు భరోసా రూ.15వేలు, ప్రతీ రైతు కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ప్రావీణ్యకు రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్‌లు వినతిపత్రం అందించారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సుబేదారి



కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం 31వ డివిజన్ న్యూశాయంపేట ఇందిరాగాంధీ జంక్షన్‌లో కేవీపీఎస్ జెండాను చర్మకారుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు గుర్రం రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి దూడపాక రాజేందర్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న సంఘం ఏర్పడి ఇప్పటికి 26వ సంవత్సరంలో సందర్భంగా రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపులో భాగంగా అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవీపీఎస్ ఆశయ సాధన కోసం కుల వివక్షత, అంటరానితనం, కుల నిర్మూలన, దళితులపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, కుల బహిష్కరణలు, ప్రేమ వివాహం చేసుకుంటే హత్యలు ఇంకా అనేకం జరుగుతూనే ఉన్నాయని ఈ వివక్ష రూపుమాపడానికి కేవీపీఎస్ నిరంతరం పోరాడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా కార్యకర్తలు అందరూ ఆందోళనలు, పోరాటాలు, సంఘ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు దాసరి సరేష్, గుర్రం రాజు, శీలం శీను గుర్రం శ్రీనివాస్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-శాయంపేట



చట్టాల పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేసు వర్కర్ హరిత అన్నారు. మండలంలోని మైలారంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖివన్ స్టాప్ సెంటర్ పై సోమవారం అంగన్వాడీ టీచర్లు, వివో, ఎస్ఎస్‌జి గ్రూపు సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించి సఖి కేంద్రం ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఈ కేంద్రం ద్వారా కౌన్సిలింగ్, వైద్య, న్యాయ, పోలీసు సహాయాలతో పాటు తాత్కాలిక వసతి కల్పించబడుతుందని, మహిళలు సఖి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ హహింస చట్టం గురించి వివరించారు. బాధిత మహిళలు ఎవరైనా సఖి సెంటర్ వద్దకు వచ్చి తమ యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని, అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ నెంబర్ 181 కు కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

108 ఎమర్జెన్సీ సర్వీసెస్ అంబులెన్స్ తనిఖీ

నవతెలంగాణ-సుబేదారి

108 ఎమర్జెన్సీ సర్వీసెస్ అంబులెన్సులను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తి సోమవారం హనుమకొండలో తనిఖీ చేశారు. అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ధైర్యంచెబుతూ చికిత్స అందిస్తూ సమీపంలోని హాస్పిటల్ కు చేర్చే సమయంలో క్షతగాత్రులకు చేయాల్సిన తగు జాగ్రత్తల గురించి మెడికల్ టెక్నీషియన్ చైతన్యకు సూచనలు చేసినారు. 108 వాహనంలో ఎమర్జెన్సీ సమయంలో ఉపయోగించే పరికరాల గురించి కామెంట్స్ గురిం చి అడిగి ప్రసూతి సమయంలో ఉపయోగించే కిట్స్, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు సికాలర్స్‌లనుఎలా ఉపయోగిస్తారని అడిగి పేషెంట్స్‌ని తరలించే ఆటోమేటిక్ కోలాక్షపుల్ స్ట్రక్చర్ స్కూప్ స్ట్రక్చర్ ఎలా ఉపయోగి స్తారని అడిగి తెలుసుకున్నారు. 108 అంబులెన్స్‌లో పనిచేసే సిబ్బంది క్షతగాత్రులకు చికిత్స అందిస్తూ త్వరగా హాస్పిటల్స్ చేర్చి కొన్ని లక్షల మంది ప్రాణాలను కాపాడుతున్నారని డాక్టర్ కీర్తి కొనియాడారు. ఫ్రీ సర్వీసును అత్యవసర సమయాలలో ప్రజలందరు వాడుకోవాలని కోరారు. ఈ తనిఖీల్లో పీహెచ్‌సీ సిబ్బంది రమేష్, సుధాకర్, ఉదయ్, సీతల్ సింగ్ ,సత్యవతి సిబ్బంది బి చైతన్య, పైలట్ లకావత్ బాలాజీ నాయక్ ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య

నవతెలంగాణ-ఐనవోలు



వెంకటాపురం గ్రామంలో పిడుగుపాటుతో మృతి చెందిన కూ కట్ల రాజు, దౌల్‌బాజీ శ్రావణిల కు టుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షలచొప్పున అందిం చి ఆదుకోవా లని సీపీఐ(ఎం)పార్టీ మండల కమి టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం మృతదేహాలను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి గ్రామకార్యదర్శి దీకొండ ఉప్పలయ్య, గబ్బెట రామ్ కుమార్, మడిగే నాగరాజు, బొమ్మ కంటి యాకయ్య, లంకల నర్సయ్య, జక్కుల నర్సయ్య, రాయపూర్ కొమురయ్య, ఎం.నందకిషోర్ సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాడబోయిన లింగయ్య మాట్లాడు తూ చిన్న వయసులో కూలీ పని చేసుకుంటూ తన కుటుంబాలకు అండగా నిలుస్తున్న క్రమంలో పిడుగుపడి మృతిచెందడం శోచనీయమన్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-సుబేదారి

కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల కింద 31వ డివిజన్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్ మామిండ్ల రాజు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత చెక్కులను వెంట వెంటనే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర కార్పొరేటర్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఈఈ ఉద్యోగం సాధించిన డ్రైవర్ కుమారుడు

నవతెలంగాణ-ధర్మసాగర్



మండల కేంద్రంలోని దువ్వల రజిత, వెంకట్రాజంయాదవ్ కుమారుడు అనిల్‌యాదవ్ పంచాయతీ రాజ్‌శాఖలో 2022లో జరిగిన పోటీపరీక్షల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఈఈ ఉద్యోగాన్ని సాధించాడు. పేదరికం చదువుకు అడ్డురాదని మరోసారి నిరూపణ కావడంతో సోమవారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు, మేధావులు పురప్రముఖులు అనిల్‌ను అభినందించారు. అనిల్ తండ్రి వెంకట్రాజం యాదవ్ ఆరోగ్యశాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం చేస్తుండగా, తల్లి రజిత వ్యవసాయ కూలీగా పని చేసూ కుమారుని కష్టపడి చదివించినందుకు వారి కలలు సాకారం చేశారని పలువురు వ్యాఖ్యానించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించినందుకు నేటితరం యువతీ యువకులు అనిల్‌ను ఆదర్శంగా తీసు కొని ముందుకుసాగాలని కోరారు.

సంక్షిప్త వార్తలు...

'అలకనంద'కు నాట్య కిరణం అవార్డు

నవతెలంగాణ-మల్హర్‌రావు

స్వర మధురిమ కల్చరల్ అకాడమి ఖమ్మం సినీ విభావరి ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి నత్య ప్రదర్శనలో మల్హర్‌రావు మండలం ఆన్ సాన్‌పల్లి గ్రామానికి చెందిన భరతనాట్య వర్ధమాన నత్య కళాకారిణి బానోత్ అలకనంద రాథోడ్ ఎంపికై నాట్య కిరణం అవార్డుని అందుకుంది. ఆదివారం ఖమ్మం రామదాసు కళాక్షేత్రంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐఆర్ఎస్ జీవన్‌లాల్, ఖమ్మం జీవీకే హాస్పిటల్ ఫౌండర్, చైర్మెన్ డాక్టర్ చెట్టి విజయ్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చెట్టి స్నేహ గీత అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో కవి, గాయకులు స్వర మధురిమ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్, మన్నెపల్లి మల్లికార్జున్, సీనియర్ గాయకులు నాగబత్తిని రవి, సుబ్రహ్మణ్యం, కుమార్, పారుపల్లి సురేష్, ఎం రవీందర్, ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ, మాధవరావు, మంథని కవి గాయకులు డాక్టర్ డాక్టర్ ఎస్‌వీఆర్ వెంకటేష్, చెరుకూరి రాజీ, చీమల కోటేశ్వరమ్మ, నాట్య కళాకారులు పాల్గొన్నారు.

సింగరేణి సేవా మహిళలకు ఆటలపోటీలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే సందర్భంగా సోమవారం భూపాలపల్లి ఏరియా 1000 క్వార్టర్లు, రామప్ప కాలనీ సింగరేణి సేవా మహిళలకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పీఓ, సేవా ఆఫీసర్ ఇన్‌చార్జి శ్రవణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఆటల పోటీలో గెలుపొందిన మహిళలకు ఈనెల 9న జీఎం ఆధ్వర్యంలో బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.

భారత్ స్కౌట్స్ ఆధ్వర్యంలో అడల్ట్ లీడర్స్ మీట్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో అడల్ట్ లీడర్స్ మీట్ నిర్వహించారు. ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ హాజరై ప్రసంగించారు. అడల్ట్ లీడర్స్ అందరూ వారి గ్రూపుల్లో నైపుణ్యం సంపాదించి తదుపరి విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి 52మంది రోవర్ స్కౌట్ లీడర్లు, స్కౌట్ మాస్టర్లు, రేంజర్ టీం లీడర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ వెంకటస్వామి, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ భాస్కర్, తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ సాయి నిరంజన్, భూపాలపల్లి ఏరియా రోవర్ స్కౌట్ లీడర్ సంజీవరావు, సీనియర్ పివో శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్లను కాంగ్రెస్ పరిశీలన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో బతుకమ్మ ఆట స్థలం ఏర్పాట్లను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. బతుకమ్మ విగ్రహం వద్ద టిప్పర్ల ద్వారా మొరాన్ని తీసుకొచ్చి రోడ్డుకు లెవలింగ్ చేశారు. సీసీ రోడ్డు ఏర్పాటుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటేమియా, అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది మార్క రమేష్, రాజమౌళి పాల్గొన్నారు.

అన్నారం పెద్ద చెరువు సర్వే

నవతెలంగాణ-మహదేవపూర్

చిన్నకాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా 17 చెరువులు అనుసంధానం చేయగా అన్నారం పెద్ద చెరువును కూడా చేర్చాలని స్థానిక రైతుల అభిప్రాయం మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి ఆదేశాల మరకు సోమవారం చిన్నకాళేశ్వరం నీటిపారులశాఖ డీఈ సూర్యప్రకాష్, ఏఈ శిరీష రైతులతో కలిసి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ దుర్గయ్య మాట్లాడుతూ... తాము విన్నవించిన వెంటనే స్పందించి చిన్నకాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా అన్నారం చెరువు అనుసంధానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సమ్మయ్య, రైతులు ఉన్నారు.

పుస్కుపల్లిలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి పుస్కుపల్లి గ్రామంలో సోమవారం కాళేశ్వరం ఎస్ఐ సీహెచ్ చక్రపాణ, మహదేవపూర్ ఎస్సై కె పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వాహనాల తనిఖీ చేపట్టి నెంబర్‌ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామస్తులతో సమావేశమై వారు మాట్లాడారు. గ్రామంలో చట్ట విరుద్ధ కార్యక్రమాలకు తావివ్వొద్దని తెలిపారు. గోదావరి తీర గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత బాగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం సీసీ కెమెరాల ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీఈయూ-సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం జీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య మాట్లాడుతూ... ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం క్రచ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, వారికి సరిపడా టాయిలెట్లు నిర్మించాలని, సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపట్టాలని కోరారు. సీ2 టైప్ క్వార్టర్ల కౌన్సిలింగ్‌లో క్లర్కులకు కూడా అర్హత కల్పించాలని, సీసీఎల్‌లు సంవత్సరంలో మూడుసార్లు మాత్రమే వాడుకోవాలనే నిబంధనను తొలగించాలని, మధ్యాహ్న భోజనానికి రిఫ్రెష్మెంట్ హాల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన పోలోజు సత్యనారాయణను నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు, నాయకురాళ్లు, కమిటీ సభ్యులకు సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

నలుగురిపై కేసు : ఎస్సై సందీప్‌కుమార్

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని భాగీర్తి పేట గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న గుడుంబా స్థావరలపై సోమవారం రేగొండ ఎస్సై సందీప్ కుమార్, ప్రొబిషనర్ ఎస్సైలు దివ్య, హేమ, రేగొండ పోలిస్ సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు చేశారు. 20 లీటర్ల గుడుంబా లభ్యం కాగా స్వాధీనం చేసుకుని నలుగురు శ్రీపతి సాంబలక్ష్మి, శ్రీపతి సురేష్, పెండల సమ్మయ్య, పరిదల సీతపై కేసు నమోదు చేశారు. మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసిన, అమ్మినా కేసులు నమోదు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

'గెలుపోటములు సహజం'

నవతెలంగాణ-మల్హర్‌రావు

క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని గ్రామ యూత్ లీడర్లు గాదె రామస్వామి, బండ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధి కిషన్ రావుపల్లిలో రెండు రోజులుగా నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ టోర్నీ పోటీల్లో గెలుపొందిన జట్లకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, రాములు, రాజేందర్, రమేష్, ప్రసాద్, సమ్మయ్య, కోచ్ అజ్మీరా దేవేందర్ పాల్గొన్నారు.

ప్రమాదపుటంచుల్లో ప్రయాణం... పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామపంచాయతీ పరిధి బ్రిడ్జి సమీపంలో గత నెలలో వర్షం కారణంగా కొట్టుకుపోయిన రోడ్డు ఇప్పుడు ప్రమాదకరంగా మారింది. ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోవట్లేదు. చేసేదేమీ లేక ప్రమాదమని తెలిసినా ప్రయాణించక తప్పట్లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు అధికారులు వెంటనే స్పందించి రాబోయే సద్దుల బతుకమ్మ పండుగ దృష్ట్యా స్థానిక ప్రజా ప్రతినిధులు రోడ్డు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



రవాణా కష్టాలు తీరేదెన్నడో ?

ప్రారంభానికి నోచుకోని తాడిచర్ల-భూపాలపల్లి రహదారి పనులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

స్వాతంత్ర్యం సిద్ధించి ఏండ్లు గడుస్తున్నా గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. పల్లెలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తిప్పలు పడుతున్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్నామని ప్రభుత్వాలు చెబుతున్నా అభివృద్ధి ఫలాలు కానరావడం లేదు. ఇందుకు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న కిషన్‌రావుపల్లి, పెద్దతూండ్ల, మల్లారం, చిన్నతూండ్ల, తాడిచెర్ల గ్రామాలే నిదర్శనం. తాడిచర్ల-భూపాలపల్లి రహదారి నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు చివరి దశకు చేరుకున్నా పనులు మాత్రం ప్రారంభించని పరిస్థితి. దీంతో జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు అటవీప్రాంతం నుంచి రవాణా వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. తేలికపాటి వర్షం పడితే అటవీప్రాంతంలో ఉన్న ఒర్రెలు, వాగులు, వంకలు తెగిపోయి బురదమయమై ప్రయాణికులు పడుతున్న వెతలు వర్ణనాతీతం. వర్షం పడితే కాపురం బ్లాక్-1 ఓసీపీ కార్మికులు, ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేయడానికి అడవిలో ఓ వాగుపై కట్టెలతో వంతెన సైతం తయారు చేసుకొని దాటుతున్న పరిస్థితి నెలకొంది.

తప్పని దూరభారం...



మండల కేంద్రమైన తాడిచర్ల నుంచి జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే ప్రస్తుతం కాటారం మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. మంథని నుంచి భూపాలపల్లికి వెళ్లే వారు కూడా వ్యయప్రయాసలకు ఓర్చుకోవాల్సి వస్తుంది. మంథని నుంచి భూపాలపల్లికి వెళ్లాలంటే కాటారం మీదుగా 60 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కానీ ఖమ్మంపల్లి- తాడిచర్ల మీదుగా కేవలం 35 కిలోమీటర్లలోనే భూపాలపల్లికి చేరుకోవచ్చు. రెండేళ్ల క్రితం తాడిచర్ల-ఖమ్మంపల్లి గ్రామాల మధ్య మానేరు నదిపై వంతెన అందుబాటులోకి రావడంతో దూరభారం తగ్గింది. ఇదే మార్గాన్ని పెద్దతూండ్ల మీదుగా భూపాలపల్లి వరకు అటవీ ప్రాంతం గుండా నిర్మించేందుకు పలుమార్లు చేసిన ప్రయత్నాలు నేటికి కార్యరూపం దాల్చాయి. 2017లో ఖమ్మంపల్లి నుంచి



భూపాలపల్లి వరకు 20 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి అనుమతి వచ్చింది. ప్రస్తుతం 12 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణాన్ని పూర్తి చేశారు. మిగతా రోడ్డు నిర్మాణం కోసం ఆటవీ అనుమతులు రాకపోవడంతో అక్కడికే నిర్మాణాన్ని నిలిపివేశారు.

రూ.4.67కోట్ల పరిహారం చెల్లించాలి

రిజర్వ్ ఫారెస్ట్ నుంచి రోడ్డు నిర్మాణానికి మోకాలడ్డిన అటవీశాఖ ఎట్టకేలకు ఒక వరస రహదారి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసింది. మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధి కిషన్‌రావుపల్లి నుంచి అటవీ ప్రాంతం గుండా భూపాలపల్లి వన్ ఇంక్లైన్ మైన్ వరకు 7మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపట్టవచ్చని, కాగా ఆ ప్రాంతంలో తాము నష్టపోతున్న చెట్ల సంపదకు గాను రూ.4.67కోట్ల పరిహారాన్ని చెల్లించాలని అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ, ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో రోడ్డు పనులు ప్రారంభానికి నోచుకోలేదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని రవాణా సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణానికి కృషి



రహదారి నిర్మాణం కోసం అటవీ అధికారులు ఆర్ అండ్‌బీ అధికారులకు రూ.4.67 కోట్ల పరిహారం చెల్లిం చాలని డిమాండ్ నోటీస్ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత వాసుల కల.. రహదారి నిర్మాణం కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పనులు జరిగేలా కృషి చేస్తా.

-చింతలపల్లి మలహాల్‌రావు, మాజీ ఎంపీపీ

పనులు వెంటనే ప్రారంభించాలి



కిషన్‌రావుపల్లి నుంచి జిల్లా కేంద్రానికి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా ప్రభుత్వం చూడాలి.రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రవాణా వెతలు తీరుతాయి. అటవీశాఖ పూర్తి అనుమతుల కోసం ప్రభుత్వం పరిహారం వెంటనే చెల్లించాలి.

- అక్కల బాపుయాదవ్, యూవైఏప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో అన్నిశాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో 44 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ప్రజావాణిలో మొత్తం 383 దరఖాస్తులు రాగా 205 పరిష్కరించారని 183 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వచ్చే వారం తహసీల్దార్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఇప్పటి వరకు వచ్చిన ప్రజావాణి దరఖాస్తుల వివరాలపై నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు తగిన ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు ఈ నెల 9న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులను హైదరాబాద్ తరలించడానికి బస్సులు ఏర్పాట్లు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి 220మంది అభ్యర్థులు డీఎస్సీకి ఎంపికయ్యారని వారిని హైదరాబాద్ తరలించడానికి 5 బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి బస్సుకు లైజన్ అధికారులుగా ఎంఈఓ, పోలీస్ కానిస్టేబుల్‌ను పంపాలని, సీరియల్ నెంబర్ కేటాయించి ఉపాధ్యాయులకు ఆ నెంబర్లను తెలియచేయాలని సూచించారు. ఉదయమే బయలుదేరాల్సి ఉన్నందున మార్గ మధ్యలో అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అభ్యర్థులకు ముందస్తుగా సమాచారాన్ని అందించి 9వ తేదీన నిర్ణీత సమయంలోగా బస్సులు బయలు దేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిఆర్డీఓ అవినాష్, ఆర్డీఓ మంగిలాల్, కలెక్టరేట్ ఏఓ ఖాజా తదితరులు పాల్గొన్నారు.





హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

రుణమాఫీ ప్రక్రియపై రైతులకు సలహాలు సూచనలు అందజేసేందుకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, భూపాలపల్లి, మహదేవపూర్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రజావాణి అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, కలెక్టరేట్‌లోని ఎఫ్-26 కార్యాలయంలోగానీ, విజయభాస్కర్(7288894787) సహాయ వ్యవసాయ సంచాలకులు జే బాబు(7288894710), భూపాలపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ (7288894771), మహదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్(7288894760)ను సంప్రదించి రైతులు సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. ఉదయం 10:30గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు నేరుగా కార్యాలయాల్లో గానీ సంప్రదించొచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఫిర్యాదులు పునరావృతం కావొద్దు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా ఫిర్యాదులు పునరావృతం కాకుండా సమర్థవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలోని ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా బాధితుల నుంచి 17 ఫిర్యాదులు స్వీకరించి ఆయా సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో ఎస్పీ మాట్లాడారు. చట్టపరిధిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సూచించారు. ఫిర్యాదు దారులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని అన్నారు. అలాగే పెండింగ్ ఫిర్యాదులు ఉంటే తన కార్యాలయానికి నివేదిక పంపించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

బాధితుడికి పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలోని ముకునూర్ గ్రామానికి చెందిన తిప్పనపల్లి సాగర్ వారం రోజుల క్రితం మొబైల్ ఫోన్‌ను తను పనిచేసే ప్రదేశం లో పోగొట్టుకున్నాడు. ఎంత వెతికినా దొకరకపోవడంతో పలిమెల పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే పలిమెల ఎస్సై తమాషారెడ్డి ఆదేశానుసారం టెక్ టీం ఆపరేటర్ కానిస్టేబుల్ సంతోష్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ని ట్రేస్ చేసి పట్టుకుని బాధితుడికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అనంతరం టెక్ టీం ఆపరేటర్ కానిస్టేబుల్ సంతోష్‌ని అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం ములుగుపల్లిలో గట్టురాధమ్మ ఇటీవల మృతిచెందింది. సోమవారం బాధిత కుటుంబాన్ని, మృతిరాలి భర్త గట్టు బాలోజీని బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ వెంకటేశ్వరరావు పరామర్శించారు. అనంతరం నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం ముత్యాల రాజక్క ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

పంప్ ఆపరేటర్ ఆత్మహత్య

నవతెలంగాణ-మహదేవపూర్

ఆర్థిక ఇబ్బందులు తాళలేక పంప్ ఆపరేటర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నల్లగుంట మీనాజీపేట గ్రామపంచాయతీలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మల్టీపర్పస్ వర్కర్ పంప్ ఆపరేటర్ కొటం వెంకటస్వామి(45) కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ క్రమంలో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసికున్నట్టు గ్రామస్తులు తెలిపారు.



మృతుడు వెంకటస్వామి(ఫైల్ ఫోటో)

గాజాపై ఇజ్రాయిల్ మారణకాండను ఖండిస్తున్నాం

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి

పాలస్తీనా గాజాపై ఇజ్రాయిల్ మారణకాండను తీవ్రంగా ఖం డిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ఈ దాడులను ఆపాలని, ఇందుకు ఇజ్రాయిల్ పై ఒత్తిడి తేవాలని కోరారు. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణపూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని తెలిపారు. ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆస్పత్రులే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యుద్ధం వల్ల దాదాపు 41వేలమంది పాలస్తీయన్లు మహిళలు, పిల్లలే సమిధలయ్యారని తెలిపారు. భవనాలు, పాఠశాల శిధిలాలలో మరో 10వేల మంది సమాధి అయ్యారని వాపోయారు. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, లైంగికదాడులు, కిడ్నాప్‌ల వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టిందని అన్నారు. ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకు సంఘీభావం ప్రకటించాలని ప్రజలు, ప్రజాతంత్ర వాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుదారి రమేష్, గడప శేఖర్, నీలాల లక్ష్మయ్య లింగన్న, గీత, సువార్త, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



దశాబ్దాలు గడిచినా ఎరుపు తగ్గలే...

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పోలం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా అనేక దశాబ్దాలు గడిచిన ఎర్ర జెండా విస్తరిస్తూ ఎరిపెక్కుతుందే తప్ప తగ్గడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొలం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. సోమవారం మహాముత్తారం మండలంలోని పోలంపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ ద్వితీయ మండల మహాసభలు,మానేటి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో అనేక బూర్జువా భూస్వామ్య పార్టీలు ఎర్రజెండాను అంతం చేయడానికి కుట్రలు పన్నినా, ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాలకు విస్తరిస్తుందని అన్నారు. ఎర్రజెండాను నిలువరించడం ఎవరి తరం కాదని అన్నారు. దోపిడీ, అణిచివేత, సామాజిక అంతరాలు ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో ఎర్రజెండా పదిలంగా ఉంటుందన్నారు. మతోన్మాద బీజేపీ చేతిలో రాజ్యం ఉన్నంతకాలం ప్రకృతి విధ్వంసంతోపాటు సహజ వనరులను, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని, ప్రభుత్వ రంగాలను ఖూని చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక కర్షక, మహిళ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వంను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలం చిన్న రాజేందర్, మండల కమిటీ సభ్యులు రాధారం మల్లయ్య, మడకం భద్రయ్య, సోడి ఉంగమ్మ, గట్టు శంకర్, సకినాల మల్లేష్ ఇప్పలపల్లి దేవేందర్, మాడవి మాడ,గొరిగా పద్మ ,గడ్డం రమేష్ మహాసభ ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.



'పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులను ఆపాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి

పాలసీనపై ఇజ్రాయిల్ దాడుల్ని అరికట్టాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు పాల్పడి నేటికీ సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణపూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని అన్నారు. ఈ అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 40వేల మంది పాలస్తీయన్లు మరణించారని తెలిపారు. వీరే కాకుండా భవనాలు, పాఠశాల శిధిలాల కింద మరో 10వేలమంది సమాధి అయ్యారని అన్నారు. ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకు సంఘీభావంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐస విద్యార్థి విభాగం జిల్లా సెక్రటరీ శిలపాక నరేష్, జిల్లా నాయకుడు కస్నూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | అక్టోబర్ 08, 2024 | www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

- జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి కలెక్టర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో భాగంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం (44) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అలాగే జిల్లా గ్రామీణాభివ ద్ధి శాఖకు సంబంధించి బ్యాంకు లింకేజ్ కింద రూ.15కోట్లచెక్కును స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. అదే విధంగా ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అన్నితహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని త ప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించాలని, అందుకు సంబంధించి విస్తృత ప్రచార చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండలాల స్థాయిలో ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని, ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పూర్తిచేయాలని, మండలస్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, అందుకు తగిన యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకోవాలని, మీ-సేవా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అధిక సంఖ్యలో వివిధ రకాల సర్టిఫికెట్‌లను జారీ చేయాలని, సెప్టెంబర్ 30వరకు వచ్చిన పెండింగ్ ధరణి దరఖాస్తులను అక్టోబర్ 20 లోగా పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ కొమురయ్య, జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రాము, డిఎఓ రామారావునాయక్, డిపిఓ స్వరూప, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, డీడబ్ల్యూఓ జయంతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డి కోలుకోవాలని మోకాళ్ళపై మెట్లెక్కి పాలకుర్తి సోమన్నను దర్శించుకున్న అభిమాని

నవతెలంగాణ-పాలకుర్తి



అనారోగ్యంతో హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకుని ప్రజల్లోకి వచ్చి నియోజకవర్గం అభివృద్ధికై పాటుపడాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తండా రవియాదవ్ సోమవారం పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి 365 మెట్లపై మోకాళ్ళతో నడిచి సోమన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకొని ప్రజలమధ్యకు రావాలని మోకాళ్లతో మట్ల మార్గంలో నడిచి దర్శించుకున్నానని రవియాదవ్ తెలిపారు.

సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-పాలకుర్తి

సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజనులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద తండా కే లో సోమవారం సేవాలాల్ మహారాజ్, మేరా మా యాడిల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు గిరిజనులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్‌అధ్యక్షుడు సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతరవు, లావుడియా భాస్కర్ నాయక్, బాలాజీ నాయక్, మల్లు నాయక్, లచ్చిరామ్‌నాయక్, మోహన్ నాయక్, జలగం కుమార్, పోగు శ్రీనివాస్, వలిమియా, రందన్, మంజుల తో పాటు గిరిజనులు పాల్గొన్నారు.

ధరలను అదుపు చేయడంలో పాలకులు విఫలం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మార్కెట్‌లో పెట్రో, నిత్యావసరవస్తువుల ధరలు అడ్డూ అదుపు లేకుండా ఆకాశన్నంటుతున్నా అదుపుచేయాల్సిన పాలకులుచోద్యం చూస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. మండలం నారాయణపురం గ్రామశాఖ మహాసభ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు బండ్రు మల్లయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం పరిధి సత్తయ్య అధ్యక్ష తన నిర్వహించిన మహాసభలో వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బంది లు పడుతున్నారని ధరలను ప్రభుత్వాలు అదుపు చేయకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, అన్నబోయిన రాజు, తాడెం రాములు, జంగిటి లక్ష్మణ్, జంగిటి సుధాకర్, జంగిటి బాలయ్య ,జంగిటి లక్ష్మి, జంగిటి సరిత, జంగిటినజియా,గొడుగు హేమలత, వేముల మంజుల పాల్గొన్నారు.

సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా మహేష్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్‌పార్టీ జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా రెడ్డబోయిన మహేష్‌కు పార్టీ కార్యాలయంలో డీసీసీఅధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో నవీన్ పెట్టం ఆదేశాల మేరకు మహేష్ ముదిరాజ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి అందరికి అహగాహన కల్పించాలన్నారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతను నిరహిస్తూ పార్టీ బోలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషిచేసిన, పార్టీ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాజె అనిల్ ముదిరాజ్ , దండబోయిన ధర్మేందర్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి

నవతెలంగాణ-జనగామ



గ్రామాల్లో బెల్ట్ షాపులకు మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ(ఎం) రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. సోమవారం రఘునాథపల్లి మండలం నిడిగొండలో సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభ నిర్వహించగా పార్టీ సీనియర్ నాయకులు నామాల యాదగిరి జెండా ఆవిష్కరించారు. తూడి ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో మహేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్‌షాపులు ప్రజలకు శాపంగా మారాయని మండిపడ్డారు. వైన్స్ షాపులు, బెల్ట్‌షాపులకు అడ్డు అదుపు లేకుండా పోతుందని అన్నారు. యువత మద్యానికి బానిసలుగా మారి 30 ఏళ్లకే మ హిళలు వితంతువులుగా మారుతున్నారని, వెంటనే బెల్టు షాపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ(ఎం) గ్రామ నూతన కార్యదర్శిగా నామాల యాదగిరి, సహాయ కార్యదర్శిగా కక్కెర్ల రామ నర సయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు వంగ సత్తిరెడ్డి, ఊరడి రాజేందర్, పుట్టల బుచ్చయ్య జ్యోతి, కృష్ణ, గోపగోని వెంకటేశ్వర్లు, మేకల యాదగిరి, రాస మల్ల శ్రీనివాస్, పూస నరసింహులు, బండారి యాదగిరి, ఎల్లేష్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా

పండుగపూట పస్తులు ఉండాలా ? : గ్రామ పంచాయతీ కార్మికులు





నవతెలంగాణ-జనగామ

గత ఐదునెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అందక పండుగపూట కూడా పస్తూలు ఉండాలా ? అని కార్మికులు ధ్వజమెత్తారు. వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లాకమిటీఆధ్వర్యంలో జీపీ కార్మికులు పెద్దఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులను పండుగ పూట పస్తులు ఉంచొద్దని, తక్షణమే బకాయివేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్‌వర్కర్ విధానం రద్దుచేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల నినాదాలతో జనగామ జిల్లా కలెక్టరేట్ దద్దరిల్లింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లాఅధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోలేదన్నారు. వారిని వెట్టిచాకిరి చేసేలా మల్టీపర్పస్ వర్కర్ విధానం తీసుకొచ్చారని విమర్శించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే మల్టీపర్పస్ వర్కర్ విధానంరద్దు చేస్తామని, పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, వేతనాలుపెంచుతామని హామీలు ఇచ్చి మర్చిపోయారని విమర్శించారు. నెలల తరబడి గ్రామపంచాయతీల్లో వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని దసరాపండుగకు పంచాయతీ కార్మికులు పస్తూలు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పోరాట ఫలితంగా జూలైనెల వరకు వేతనాలకు బడ్జెట్ రిలీజ్ చేసినప్పటికీ అనేక గ్రామాల్లో పంచాయతీ సెక్రెటరీలు చెల్లించలేదన్నారు. గ్రామ సెక్రటరీలు గ్రామ అభివృద్ధికి మాజేబులో నుంచిడబ్బులు ఖర్చు చేశామని కార్మికులకు వేతనాలు ఇచ్చే బడ్జెట్ డబ్బులను వారు వాడుకున్నారన్నారు. ఇది బాధాకరం అన్నారు. రెండో పీఆర్సీ పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరి లన్నింటిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, డిపిఓలకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయ కులు నారోజు రామచంద్రం, బత్తిని వెంకన్న, బసవ రామచంద్రం, మల్లాచారి, మల్లేష్, జీడి ఆనందం, ర తన్‌సింగ్, యాకన్న, వెంకటేశ్వర్లు, గుర్రం లాజర్, బోసు రాజు, ఎండి.సర్వర్, ఆంజనేయులు, శ్రీనివాస్, మహేందర్, మధు, వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలి

నవతెలంగాణ-జనగామ

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని, ఇజ్రాయిల్ కు సహకరిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీల జిల్లా కార్యదర్శులు మోకు కనకారెడ్డి, సిహెచ్.రాజారెడ్డి, గుమ్మడిరాజుల సాంబయ్య డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ యుద్ధఉన్మాదం నశించాలని, పాలస్తీనాపై యుద్ధం ఆపాలని, అక్కడ శాంతిని నెలకొల్పాలని వామపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వగా సోమవారం జనగామలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీపీఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. అమెరికా సామ్రాజ్యవాదం అండదండలతో ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాపై అక్రమంగా చొరబడి దాడులు చేస్తూ పౌరుల హక్కులను కాలరాస్తుందన్నారు. అమెరికా సామ్రాజ్యవాద కుటిలయత్నాలను దేశ పౌరులు అందరు వ్యతిరేకించాలని వామపక్ష భావజాల పార్టీలు పిలుపునిచ్చాయని తెలిపారు. సమస్యలు వస్తే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని వామపక్ష నాయకులు సూచించారు. భారతదేశ ప్రభుత్వం కూడా పాలస్తీనా ప్రజలకు అండగా ఉండాలని, ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధాన్ని ఆపేవిధంగా



చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సాయిలు సిహెచ్ అరుణ, ఎం శ్రీశైలం, జి.బాలరాజు, ఐలయ్య, సీపీఐ(ఎం) నాయకులు ఆర్ . రాజు, ఎస్ రమేష్, బి గోపి, బి చందు నాయక్, పి ఉపేందర్, ఆర్.మిత్యా నాయక్, లింగం, పి.లలిత, లిబరేషన్ నాయకుడు జీడి సోమయ్య, వామపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజలకు అందుబాటులోఉంటూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారిస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయం పున:ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యేదంపతులు క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమఫలాల అమలు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పునర్‌ప్రారంభంతో ప్రజలకు పాలన అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న క్యాంపు కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పాలనాపరమైన అంశాలపై క్యాంపు కార్యాలయంలోనే సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని మహిళలకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. సద్దుల బతుకమ్మను మహిళలు, దసరాను ప్రజలు శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

అనంతరం పాలకుర్తి నియోజకవర్గం లోని 6 మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్, 6 మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, సురేష్ నాయక్, శ్రీరామ్, సంతోష్, రవీందర్ రెడ్డి, సురేష్, నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు, తొర్రూరు సొసైటీ చైర్మన్ హరి ప్రసాద్, నిరంజన్‌రెడ్డి, పాలకుర్తి, వీరమనేని యాకాంతారావు, పోగు శ్రీనివాస్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, మహేందర్‌రెడ్డి, గడ్డం యాక సోమయ్య, అనుముల మల్లారెడ్డి, గంగు కృష్ణమూర్తి, మనమ్మ, ఉపేంద్ర, నాగన్న, కుమార్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి : కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా ఎంపీ కడియం కావ్యతో కలిసి నియోజకవర్గ కేంద్రంలోని రిజర్వాయర్ లో 4లక్షల30వేలకు పైగాఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మునిగెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మత్స్యకార్మి కులకు ఆర్థిక భరోసా కల్పించడంతో ఉపాధి అవకాశాలను పెంచడానికి, మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నింపాలనే వందశాతం సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.వినియోగదారుడికి అన్ని రకాల కూరగాయలు, మాంసంలభించే వీలుగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. మత్స్యకార్మికులు ఆర్థిక పరిపుష్టి సాధించాలనే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీ చేపట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఉపఎన్నిక వస్తుందటూ పగటికలలు : ఎంపీ కడియం కావ్య

10ఏండ్లుగా నియోజకవర్గం ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని గత పాలకులు, నాయకులు నిద్రపోయారని.. వారు ప్రస్తుతం కూడా నిద్రపోతు న్నారని, తినడం, తాగడానికి మాత్రమే నిద్రలేచేవారని ఇప్పుడేమో ఉప ఎన్నికలు వస్తాయని పగటికలలు కంటున్నారని ఎంపీ కడియం కావ్య ఎద్దేవా చేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపపిల్లల పంపిణీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక జిల్లా అధికారి రాణాప్రతాప్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు నీల రాజు, మండల అధ్యక్షులు మునిగెల వెంకటేశ్వర్లు, నీల గట్టయ్య, బూర్ల శంకర్, నీల సోమన్న, నీల రాజు, ఐలయ్య, వెంకటాద్రి, గొనెలఅనిల్, కిష్టయ్య, రాజయ్య, రవి, పొన్నం నాగరాజు, మహిళా సంఘాల నాయకులు నర్సమ్మ, మత్స్య కార్మికులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : మాత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలనే 100% సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీ, ముదిరాజుల అభివ ద్ధికి తోడ్పడుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లలు పంపిణీ చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షులు అన్నేబోయిన బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు రాష్ట్రంలో మత్స్యకార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతో ఉపాధి అవకాశాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 100శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నీల రాజు, సొసైటీ చైర్మన్ కర్నాకర్ రావు, డీఎఫ్ఓ నానా ప్రతాప్, ఆర్డీవో వెంకన్న, తాసిల్దార్ శంకరయ్య ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సోమనసయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుమంచాల ఎల్లయ్య, మాజీ ఎంపీ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9న సాయంత్రం 4 గంటలకు ఎల్‌బీ స్టేడియంలో డీయస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమం ఉన్నందున, జిల్లా నుంచి 220 మంది అభ్యర్థులను ఉదయం 9గంటలకు బస్సుల్లో తరలిస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఐడీకార్డులజారీ, లైజెనింగ్ అధికారుల నియామకం, భోజనం, వసతి, ఫ్లెక్సీ, ఐదుగురు వైద్యులు, ఇతర ఏర్పాట్లకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత డీఈఓ, డీపీఓ, పోలీసు, డీసీఎస్ఓ, డీఎంసీఎస్, డీఎంహెచ్ఓలను ఆదేశించారు. సీఎం ప్రజావాణి, జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ప్రజావాణిఅర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని సూచించారు. అలాగే మరోమూడు నెలల్లో ఈ-ఆఫీసు ఫైలింగ్ ప్రారంభంకానున్నందున, ఆయాశాఖల జూనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు శిక్షణను త్వరగా పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా ఈ నెల మూడవ వారంలో కేరళ నుంచి జిల్లాలోని 20 గ్రామాల సందర్శనకు జాతీయ బృందం రానుందని, గ్రామీణాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించనుందని, అందుకు సంబంధించి పెన్షన్, ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని, రికార్డులను, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత డీపీఓ, డీఆర్డీఓ అధికారులకు సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీఓ కొమురయ్య, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్‌డీఓ వసంత, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ ప్రభుత్వంలో కబ్జాలకు చోటు లేదు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



హైడ్రాతీసుకవచ్చి హైదరాబాద్‌లోని అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్న దమ్మున్న, డైనమిక్ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని, ప్రజలకు సుస్థిరమైన, సుపరిపాలన అందించాలంటే కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోక తప్పదని, అలాంటి నిర్ణయమే హైడ్రా అని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం అన్నారు. హైడ్రాను తీసుకువచ్చి నాళాలపై, చెరువులలో అక్రమ కట్టడాలను పూర్తిస్థాయిలో తొలగిస్తూ ఉండటం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. హైడ్రా హైదరాబాదులోనే కాకుండా జిల్లాలకు, మండలాలకు, గ్రామాలకు తీసుకువచ్చి అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువులను, నాళాలను కబ్జాకోరుల నుండి విముక్తి చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. హైడ్రా పనులు జనగామజిల్లాలో కూడా మొదలు పెట్టాలని, హైడ్రాకు జనగామ జిల్లా ప్రజల పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

ప్రమాదాల నివారణకే సేఫ్టీ మోకులు

నవతెలంగాణ-పాలకుర్తి

గీతా కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రాణ నష్టాలను నివారించేందుకు సేఫ్టీమోకులు దోహదపడి రక్షణ కల్పిస్తాయని పాలకుర్తి ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి అన్నారు. గీతా కార్మికులకు వ త్తిలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ మోకులను అందజేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం పాలకుర్తిలో జిల్లా ట్రైనర గూడ రవీందర్ సేఫ్టీమోకుల వాడకంపై గీతా కార్మికులకు ఏర్పాటుచేసిన శిక్షణను సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ వృత్తిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్న గీతా కార్మికులకు వృత్తిలో ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదని లక్ష్యంతో ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందించేందుకు దృష్టి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేనర్స్ బాల్నె వెకట మల్లయ్య అంజయ్య, మొలుగూరి సంతోష్, బాల్నె కార్తిక్, గీత కార్మిక సంఘం నాయకులు కమ్మగాని నాగన్న, మూల మహేష్, బండి కొండయ్య, ఎక్సైజ్ సిబ్బంది సర్వర్, పాష, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌ని సోమవారం కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. వారితోపాటు నాయకులు రాజిరెడ్డి , బిట్ల బాబు, చొక్క రెడ్డి , సాదం విజయ మనోహర్, గుగ్గిలనర్సయ్య, రజిత ఉపేందర్ గౌడ్, బర్ల మాధవికుమార్, బండ్రు శ్రీకాంత్, ఎండి.అస్లాం తదితరుల పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డికి కొమ్మూరి పరామర్శ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డిని సోమవారం డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన అనుచరులతో కలిసి పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య స్థితిగతులను, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆశించారు. కొద్ది రోజుల క్రితం పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన సంఘటనలో స్టేజి కూలడంతో ఝాన్సీ రెడ్డికి కాలు విరిగి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, పాలకుర్తి యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్ఐ హమీద్‌ను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు దూడల కనకయ్య, మండల కో-ఆర్డినేటర్ ఫిరోజ్ బిఆర్ఎస్ నాయకులు కొండి వెంకటరెడ్డి , ముశిని రాజు, ఈదులకంటి ప్రతాపరెడ్డి, శశిధర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి ఆజాం భాస్కర్‌రెడ్డి, కోనేటి స్వామి, పర్వతం మధు, ప్రసాద్, మీస శ్రీనివాస్, మందారపు వినయ్, నర్సిరెడ్డి, రాజనర్సయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

అపరిచితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



అపరిచితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ కే. పార్థసారథి అన్నారు. సోమవారం మండలంలోని పోచన్నపేటలో కార్డన్‌సెర్చ్ రాత్రి 7గంటల సమయంలో ఎస్సై ఎస్‌కె.హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లా డుతూ గ్రామంలో అనుమానాస్పదంగా 23 ద్విచక్ర వాహనాలు తమ దృష్టికి వచ్చాయని వాటి పత్రాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అలాగే అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అనిల్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో అభివృద్ధి శూన్యం

ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-కురవి

గడిచిన పది నెలల్లో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో అభివృద్ధి శూన్యమని, మహబూ బాబాద్ ఎంపీ డోర్నకల్, మహబూ బాబాద్ ఎమ్మెల్యేలు ఇటీవల మంజూరైన ఇంటిగ్రేటెడ్ గురు కులాల ఒక్కటంటే ఒక్కటి కూడా తేలేకపోయారని ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం తట్టుపల్లి మాజీ సర్పంచ్ గుగులోతు పద్మ నెహ్రూ నాయక్ కుమారుడు నూతన దంపతులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ మహబూబాబాద్, డోర్నకల్ ఎమ్మెల్యేలు పది నెలల్లో ఈరెండు నియోజకవర్గాల్లో పదిపైసల పని చేయలేకపోయారని, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈప్రాంత అభివృద్ధి కోసం మేము మీతో కలిసి ముఖ్యమంత్రి దగ్గరకు వస్తాం.. అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే సహించమన్నారు. మహిళా మంత్రి కొండ సురేఖ చౌకబారు మాటలు ఆమె సంస్కారానికి వదిలేస్తున్నామన్నారు. కేసీఆర్, కేటీఆర్, బిఆర్ఎస్‌లతో తలబడడం చేతకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా మంత్రులను శిఖండిలా వాడుకుంటున్నారన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకు చీరలేవి మీరు మహిళలకు పండుగకు ఇస్తానన్న రూ.500 ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు, బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి, గుండెబోయిన సూరయ్య, గూగులోతు పద్మ నెహ్రూ నాయక్, బోడ శ్రీను, కళ్లెపు శ్రీనివాస్, వాంకుడోత్ వీరన్న, బద్రు నాయక్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణ

కమిటీకి శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్‌గా కల్వల గ్రామానికి చెందిన సీనియర్ కాం గ్రెస్ నాయకులు, ముఖ్య మంత్రి సలహాదారులు వేంనరేందర్ రెడ్డి సన్నిహితులు గంట సంజీవరెడ్డి, వైస్‌చైర్మన్‌గా మరిపెడ మండలం బుర్హాన్ పురం గ్రామానికి చెందిన పెద్దబోయిన ఐలయ్య, డైరెక్టర్‌లుగా సంకేపల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల యాదగిరి, మహమ్మద్ ఆయూబ్‌ఖాన్, ఆవుల శ్రీనివాస్, కాకి విజయ, కొట్టం రాము, గుగులోత్ వీరన్న, చిదురాల వసంతరావు, ఓలం రమేష్ తదితరులు తమ బాధ్యతల్ని స్వీకరించారు. మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళి, పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు కలిగిన కేసముద్రం అభివృ ద్ధికి కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను పలువురు కార్మిక నాయకులు, మార్కెట్ సిబ్బంది, దడువాయిలు, వివిధ పార్టీల నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

బాధితులకు సేవ చేయడం అభినందనీయం

ఫాతిమా కేతిడ్రల్ చర్చి ఆధ్వర్యంలో .. వరదబాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ -మరిపెడ



కాజీపేట ఫాతిమా చర్చి విచారణ కమిటీ ఆధ్వ ర్యంలో వరద బాధితులకు సరుకులు అందించడం అభినం దనీయమని మరి పెడతహ సిల్దార్ డి.సైదులు, ఎస్సై బొలగాని స తీష్ గౌడ్‌లు అన్నారు. ఫాతిమా నగర్ మాంట్ ఫోర్ట్ స్కూల్ ధాతృత్వంతో సోమవారం మరిపెడ మండలం సీతారాం తండా వరద బాధితులకు నిత్యావసర వస్తువుల కిట్స్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 56 కుటుంబాలకు నిత్యవసర సరుకులు తోపాటు బట్టలు, వాటర్ బాటిల్స్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరద తీవ్రతలతో ఈ ప్రాంత గిరిజనులు సర్వస్వం కోల్పోయి నష్టపోయారని అలాంటి వారి కోసం అనేక స్వచ్ఛంధసంస్థలు ముందుకు వచ్చి మానవతా ధృక్పధంతో సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి ధారావత్ సోమ్లా నాయక్, పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ మండల అధ్యక్షులు దొంతు లెనిన్, ఫాతిమా కేతిడ్రల్ చర్చ్ విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి, అధ్యక్షులు బొక్కా దయాసాగర్, ప్రధాన కార్యదర్శి టీడీ టామీ, కోశాధికారి అల్లం ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల/మహబూబాబాద్:

టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను ఉపాధ్యాయులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. డోర్న కల్ మండల కేంద్రంలో జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఓటర్ల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి గాను ఎమ్మెల్సీ ఓటర్ నమోదు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని, నవంబర్ 6వ తేదీ వరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ మొదలై, ఇదే నెల 23న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితా పై అభ్యంతరాలను డిసెంబర్ 9 తేదీ వరకు కొనసాగి, పూర్తి జాబితా డిసెంబర్ 30న విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివరలో గాని, ఫిబ్రవరి మొదటి వారంలోగాని జరిగే అవకాశం ఉందని, యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోని ఓటర్ నమోదుకు సహకరించేందుకు సంబంధిత మండలాలకు ఇన్‌ఛార్జ్‌ల నియామకం జరుగుతుందని, ఓటర్ నమోదులో ఏసమస్యలు తలెత్తినా సమాచారం ఇవ్వడానికి మండలంలో కన్వీనర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకొని తిరిగి మన ఎమ్మెల్సీ స్థానాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈసమావేశంలో మరిపెడ, గార్ల మండలాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ కాసుమారెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఏడియట్ స్కూల్ ఇన్‌ఛార్జ్ రంగారెడ్డి, రాములు, సాహెబ్‌అలీ, సోమనబోయిన శ్రీను, మాధవరావు, అమీన్, వెంకన్న, రామకృష్ణ, అమీనా, సీతారామారావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

మాజీ ఎంపీపీ నునావత్ రమేష్ నాయక్

నవతెలంగాణ-గూడూరు



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని మాజీ ఎంపీపీ, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నునవత్ రమేష్‌నాయక్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈసం దర్భంగా మాట్లా డారు కాంగ్రెస్ తోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమ వుతుందని ధీమా వ్యక్తం చేశారు. గూడూరు మండలాన్ని స్థానిక ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్. ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి స్థానిక నాయకుల సహకారంతో కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. రమేష్ నాయక్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు యాకూబ్‌పాషా, స్థానిక నాయకులు కన్నబోయిన వెంకన్న, కుమారస్వామి మల్లేష్ యాదవ్, శివ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజలు ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో జిల్లా స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన మొత్తం (74) దరఖాస్తులను అధికారులు పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఈప్రజావాణి కార్యక్రమంలో జడ్పీసీఈవో నర్మద, డీసీవో వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న, ఏడీ సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డీపీవో హరిప్రసాద్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాల కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి



సమీక్షలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 9న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతులమీదుగా అందజేసే నియామక పత్రాల కార్యక్రమానికి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల 9వ తేదీన ఎల్‌బీ స్టేడియంలో జరిగే నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల నియామక పత్రాలను అందజేసే కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 376 మంది నూతన ఉపాధ్యాయులకు ఈనెల 9న నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని, అందుకు అభ్యర్థులు ఒకరోజు ముందస్తుగా జిల్లా హెడ్‌క్వార్టర్‌కి వచ్చే విధంగా చూడాలని, వారికి అవసరమైన వసతి ఏర్పాట్లను చేయాలని, అభ్యర్థులను హైదరాబాదు ఎల్‌బీ స్టేడియంకు చేరవేయడానికి 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు అల్పాహారం, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సులో ఒక పోలీస్, రెవెన్యూ మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణకై లైజన్ అధికారులను నియమించాలన్నారు. జిల్లా నుండి బయలుదేరిన బస్సుల యొక్క ట్రాకింగ్ ప్రక్రియ మొత్తాన్ని చూసుకోవాల్సిందిగా ఈడిస్ట్రిక్ మేనేజర్‌కు సూచించారు. ఈసమీక్షలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీసీఈవో నర్మద, డీపీవో హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వర్‌రావు, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఈ.డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

పిట్టల దర్గయ్య ఆశయ సాధనకు పోరాటాలు ఉధృతం చేయాలి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య
కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో నిరూపించింది దర్గయ్య
సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జి.రాములు
స్థూపావిష్కరణ సంతాప సభలో వెల్లడి

నవతెలంగాణ-కురవి



అమరజీవి పిట్టల దర్గయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు పార్టీ నాయకులు కలసి పనిచేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, పిలుపునిచ్చారు. సోమవారం బలపాల మాజీ సర్పంచ్ పిట్టల దర్గయ్య సంస్మరణ సభకు గ్రామ కార్యదర్శి పిట్టల వెంకన్న అధ్యక్షత జరిగింది. తొలుత పిట్టల దర్గయ్య స్మారక స్థూపాన్ని నాగయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా అరుణపతాకాన్ని జి.రాములు ఎగురవేశారు. సంస్మరణ సభలో నాగయ్య మాట్లాడుతూ పిట్టల దర్గయ్య కమ్యూనిస్టుగా పేద ప్రజల సమస్యలను తీసుకొని గ్రామంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభిమాన నాయకుడిగా ఎదిగిన దర్గయ్య గొప్పతనం గురించి వివరించారు. బలపాల లాంటి పెద్ద గ్రామానికి దర్గయ్య సర్పంచ్‌గా ఉండడం గొప్ప విషయమని, ఆయన అవలంభించిన మంచితనమే దానికి నిదర్శనమన్నారు. ప్రజాప్రతినిధిగా, కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజలను కలుపుకొని వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన దర్గయ్య ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలన్నారు. నేటి ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయడంలో వెనుకబడిందని వాటి సాధన కోసం కార్యకర్తలు పోరాటాలు ఉద్యమలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి పేదలను మరిచి కార్పొరేట్లకు దాసోహం తెలియజేస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాడాలని కోరారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జి.రాములు మాట్లాడుతూ పిట్టల దర్గయ్య నేటి తరంలో కార్యకర్తలకు, పార్టీకి ఆదర్శనీయుడని, కమ్యూనిస్టు అంటే ఇలా ఉండాలని ఆచరణలో చూపా డన్నారు. గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందు న్నాడన్నారు. ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న, అలువాల వీరయ్య, పార్టీ మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య, నామ సైదులు, బొమ్మన అశోక్, ఉప్పనపల్లి శ్రీనివాస్, దిండి వీరన్న, నల్లపు సుధాకర్, ఎస్‌కే.మాల్సూర్, కృష్ణయ్య పోతిగంటి మల్లయ్య, మాలోతు కిషన్, పాల వెంకన్న, గంధసిరి శ్రీనివాస్, కడియం సత్యం, ఎస్డీ కాజా వివిధ పార్టీ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



పండుగ పూట పంచాయితీ సిబ్బంది పస్తులుండాలా.. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ సూటి ప్రశ్న కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న సుమారు 1700 మంది కార్మికుల కుటుంబాలను పండుగ పూట పస్తులుంచడానికే వేతనాల విడుదలలో జరిగిన తప్పిదాన్ని సవరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ జిల్లా పంచాయితీ అధికారులను సూటిగా ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికులు కలెక్టర్ ఆఫీస్ ఎదుట మెరుపు ధర్నా నిర్వహించారు. కార్మికులు భారీ ఎత్తున పాల్గొన్నారు. పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని, ఎంపీడబ్ల్యూ విధానాన్ని రద్దు చేయాలని నినదించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, గ్రామపంచాయితీ యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డిలు మాట్లాడుతూ గ్రామాలను అన్ని రకాలుగా శుభ్రం చేస్తూ అంటు రోగాలను ప్రజల దరికి చేరనీయకుండా, వివిధ రోగాలు ప్రభలకుండా పనిచేస్తున్న పంచాయితీ సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేతనాలు అందాయని మహబూబాద్ జిల్లాకు వేతనాలు రాకపోవడం అధికారుల తప్పిదమేనన్నారు. మహబూబాబాద్ జిల్లాకు రావలసిన వేతనాలను మహబూబ్ నగర్ జిల్లాలో గత నెల 19వ తేదీన జమ చేశారని వివరించారు. జరిగిన తప్పిదాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుక రాగా నేటికీ ఆ తప్పిదాన్ని సరిచేయకపోవడం దారుణమైన విషయమని విమర్శించారు. అధికారులు పంచాయితీ సిబ్బందిని పండగ పూట పస్తులు ఉంచడానికే ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారా అని ప్రశ్నించారు. వెంటనే వేతనాలను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ధర్మారపు సుధాకర్, మొయినుద్దీన్, ఎల్లయ్య, లతీఫ్, ఉపేంద్రాచారి, జానీ, కుమారస్వామి, దస్తగిరి, చంద్రకళ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన సీఎం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న

నవతెలంగాణ-మహబూబాబాద్



గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి బీఆర్ఎస్‌ను విమర్శించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు. సోమవారం మహబూబాబాద్ మండలం కంబాలపెల్లి, దుబ్బతండా సీపీఐ(ఎం) శాఖ మహాసభలు అమరజీవి గుర్రాల మల్లారెడ్డి ప్రాంగణంలో జరిగింది. గుర్రాల పద్మక్క, ధరావత్ బాలు అధ్యక్షవర్గంగా జరిగింది. ఈమహాసభలో ముఖ్యఅతిథిగా ప్రారంభ ఉపన్యాసాలు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించే విధంగా ఉన్నాయని, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను గతంలో కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారని, తాను అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తానని ఇచ్చిన హామీని పట్టించుకోవడం లేదన్నారు. మహాలక్ష్మి స్కీం రూ.2500 అతి గతి లేదన్నారు. కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఆర్థికసాయం హామీ అమలు లేదన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కంబాలపల్లి186 సర్వే నెంబర్ రైతులకు పట్టాలు ఇవ్వాలని, కంబాలపల్లి నుండి గడ్డి గూడెం రోడ్డు పనులు ప్రారంభించి నిర్మించాలని, గ్రామ సమస్యలు, రోడ్లు గుంతలు, నీరు, విద్యుత్, గ్రామ పంచాయతీకి ఇచ్చే వినతులు తక్షణమే పరిష్కరించాలని తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించుకున్నారు. ఈ మహాసభలో నూతన శాఖ కార్యదర్శులులుగా పోరెడ్డి వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా శేషం ప్రశాంత్, దుబ్బ తండ కార్యదర్శిగా సహాయ కార్యదర్శిగా పెద్ద శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈమహాసభలో సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, రెండు శాఖల సభ్యులు రవీందర్, వినోద్ యానాల ఎర్రయ్య, రమేష్, శారద వెంకన్న, భూక్య వెంకట్‌రాములు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామానికి ప్రాధాన్యతనివ్వాలి

వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వింజమూరు సుధాకర్

నవతెలంగాణ-తొర్రూరు



ఆరోగ్యంగా ఉండే ందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామానికి ప్రాధా న్యతనివ్వాలని వాకర్స్ అసోసియేషన్ గౌరవా ధ్యక్షుడు వింజమూరి సుధాకర్ అన్నారు. వాకర్స్ అసోసియే షన్ ప్రథమ వార్షికోత్సవ కార్య క్రమం సోమవారం డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్క్‌లో నిర్వహించారు. అసోసియేషన్ ప్రతినిధులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వ్యాయామం అనేది ఒత్తిడిని ఎదుర్కోవడానికి, మొత్తం మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సులభమైన, సమర్థవంతమైన మార్గమన్నారు. నడక అన్ని వయస్సుల వారికీ ఫిట్‌నెస్ స్థాయిలను పెంచే వ్యాయామం, పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరంగాని, శ్రమగాని లేకుండా ఇది అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. నడక వల్ల రక్తప్రసరణ పెరిగి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందన్నారు. నడక రక్తపోటును అదుపులో ఉంచుతుందని, రోజూ వాకింగ్ చేయడం ద్వారా శరీరానికి ఆక్సిజన్ పుష్కలంగా అందుతుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి శారీరక శ్రమ వ్యాయామం తప్పనిసరి అని సూచించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మోడెం సోమ నరసయ్య, ప్రధాన కార్యదర్శి యాకయ్య, కోశాధికారి మహేష్, ఉపాధ్యక్షుడు రవీందర్, ప్రతినిధులు రాములు, రవి, చీకటి వెంకన్న, రాయిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ భార్య రచనకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి

సీపీఐ(ఎం) మండల నాయకులు మర్క సాంబయ్య ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



ఇటీవల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి మృతి చెందిన కంతా యపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ వీరబో యిన రమేష్ భార్య వీరబోయిన రచనకు ఉద్యోగం ఇచ్చి ఆదుకో వాలని సీపీఐ(ఎం) తొర్రూరు మండల నాయకులు మర్క సాంబయ్య కోరారు. సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో రమేష్ భార్య రచనతో కలిసి ఎంపీడీవో సీహెచ్. నర్సింగరావుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మర్క సాంబయ్య మాట్లాడుతూ కంతాయపాలెం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన రమేష్ భార్యకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలన్నారు. రమేష్‌కు ఇద్దరు ఆడపిల్లలు మహాన్విత, ఆరాధ్య చిన్నారులున్నారని, అనేక సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై గ్రీవెన్స్ లో కూడా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎంపీడీవోకు తెలిపారు. వినతి పత్రం తీసుకున్న ఎంపీడీవో సీహెచ్.నర్సింగరావు స్పందించి ఉన్నతాధికారులకు తెలియజేసి ఉద్యోగం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) తొర్రూరు టౌన్ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, సీపీఐ(ఎం) నాయకులు నరెడ్ల జితేందర్‌రెడ్డి, ఎండీ.నజీర్, చిరబోయిన శ్రీనివాస్, మట్టపల్లి నరేష్, కుటుంబ సభ్యులు విరబోయిన కుమారస్వామి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

నరేష్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం..

కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క



నవతెలంగాణ- మరిపెడ

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం గ్రామంలో నరేష్‌రెడ్డి కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ అభినవరెడ్డిని ఆమె ఓదార్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో నూకల నరేష్ రెడ్డి, మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో చుక్కల ఉదయ్ చందర్‌లు మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. గత 20 సంవత్సరాలుగా వీరిద్దరి తో కలిసి రాజకీయ అనుబంధం ఉందని అనారోగ్య కారణాలతో మృ తి చెందిన వారిద్దరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కుటుంబాలు ధైర్యంగా ఉండాలని మీకు మేము అండగా ఉన్నామని, ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పానుగోతు రామ్‌లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, శ్రీపాల్‌రెడ్డి, అశోక్, పాశం నరేష్‌రెడ్డి, నల్లు శ్రీకాంత్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి, ముదిరెడ్డి నరేష్‌రెడ్డి, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, పిట్టల శ్రావణ్, గుండగాని సుందర్, బాబురావు, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-బయ్యారం:



గతంలో ఎన్నడులేని విధంగా ప్రభుత్వం నాలుగు డీఎలను పెం డింగ్‌లో పెట్టిందని, పెం డింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని టిఎస్ టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.భద్రునాయక్ అ న్నారు. సోమవారం మహబూ బాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసి యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో దసరా కానుకగా పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ సింగ్, మాల్సూర్ నాయక్, మురళీ నాయక్, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పహారా మధ్య చెత్త డంపింగ్

డంపింగ్ యార్డ్‌పై అచ్చుతండా ప్రజల ఆందోళన

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



చెత్త డంపింగ్‌పై గ్రామంలో ఆందోళన కొనసాగుతూనే ఉంది. మున్సి పాలిటీకి సంబంధించిన చెత్త అచ్చుతండ శివారులోని డంపింగ్ యార్డులో డం పింగ్ చేస్తుండడంతో గ్రామంలోని తండావాసులు చెత్త డంపింగ్ చేయకుండా అడ్డుకుంటుండంతో తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో పోలీస్ పహారా మధ్య తొర్రూర్ మున్సిపాలిటీకి చెందిన చెత్తను డంపింగ్ చేశారు. దీనిపై తండవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాణాలను ఫనంగా పెట్టి చెత్తను డంపింగ్ చేయడం ఇబ్బందిగా ఉందని ఈ పోలీసు ద్వారా మధ్య ఎన్ని రోజులు చెత్తను డంపింగ్ చేస్తారని ప్రశ్నించారు. తొరూర్ మున్సిపాలిటీకి రూ.వేలకోట్ల డబ్బులు ఉన్నా డంపింగ్ యార్డ్ లేకుండా చేసుకుని మా గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి ఆచెత్తనంతా తీసుకువచ్చి ఇక్కడ పోయడంతో వర్షాకాల సీజన్ కావడంతో కాల్చిన పొగ, దుర్వాసనతో మా గ్రామానికి చెందిన ప్రజలకు అంటురోగాలు, శ్వాసకోశ వ్యాధులు, డెంగ్యూ జ్వరాలు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికే ఇద్దరు ముగ్గురు ముసలివారు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడ్డుకొని మాతండా గ్రామప్రజల మరణాలను కాపాడాలని వారు ఆందోళన చేశారు. ఈకార్యక్రమంలో తండా ప్రజలు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

నవతెలంగాణ- ఇనుగుర్తి



మండల కేంద్రంలో శతాధిక వృద్ధురాలు కనికిచర్ల గోవిందమ్మ (101) సోమవారం మృతిచెందారు. .తమ చిన్న కుమారుడు హనుమంతరావు తెలిపిన వివరాల ప్రకారం. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం అనా రోగ్యంతో మృ తి చెందిందని తెలిపారు. గోవి ందమ్మకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గ్రామంలోని ప్రజలు గోవిందమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం అక్టోబర్ 8, 2024

పని భద్రత కల్పించాలని కార్మికుల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పని చేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మలను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ వరంగల్ వ్యవసాయ మార్కెట్‌ను నమ్ముకొని అనేక ఏండ్లుగా సుమారు ఐదువేల మంది కార్మికులు సమయ పాలన లేకుండా కష్టపడి పనిచేసి కుటుంబాలను పోషించు కుంటున్నారని తెలిపారు. కానీ ఇటీవల కాలంలో పంట ఉత్పత్తులు నేరుగా మిల్లులలో, గోదాములలోకి వెళుతూ అక్కడే క్రయవిక్రయాలు జరుపుతున్నారని, తద్వారా మార్కెట్‌ను నమ్ముకొని పని చేస్తున్న తమకు పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందన్నారు. కాబట్టి మార్కెట్ కార్యదర్శి తగిన చర్యలు తీసుకుని పంట ఉత్పత్తులు ఎనుమాముల మార్కెట్‌లోనే క్రయవిక్రయాలు, కాంటాలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసియాలోనే అతిపెద్ద రెండో మార్కెటుగా గుర్తింపు పొందిన వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు ఏటా రూ. 50కోట్ల ఆదాయం వస్తుందని, అయినా మార్కెట్‌లో మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు సుంచు కనకయ్య, గంధం సుధాకర్, గొంగళ్ల ఐలయ్య, గజేందర్, ఇనుముల మల్లేశం, వేణుగోపాల్, యాకయ్య, అంబిరాజు, ఈటెల దేవేందర్ పాల్గొన్నారు.



దసరా ఉత్సవాలతో నగరానికి గుర్తింపు

- ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

నవతెలంగాణ కాశిబుగ్గ

దసరా ఉత్సవాలు వరంగల్ నగరానికి ఎంతగానో గుర్తింపు తెచ్చాయని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. సోమవారం ఉర్సు కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను కలిసి ఉత్సవాలకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ ఉర్సు రంగలీల మైదానంలో జరుగుతున్న బతకమ్మ, దసరా ఉత్సవాలకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా సద్దుల బతుకమ్మను తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ఎమ్మెల్సీ సారయ్యను కలిసిన వారిలో ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగపురి సంజయ్ బాబు, మేడిది మధుసూదన్ కోశాధికారి మండ వెంకన్నగౌడ్ ప్రతినిధులు శివమూర్తి, వంగరి కోటేశ్వర్, రాంప్రసాద్, రంజిత్‌గౌడ్, అనిల్ కుమార్, సందీప్, వెంకటేశ్వర్లు, సంజీవ్, వాసు, అజయ్, అఖిల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్దేశ్వరుడు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వరాలయంలో ఆశ్వియుజ సోమవారం పంచమి సందర్భంగా శ్రీ సిద్దేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రిలు, నరేష్ శాస్త్రిలు ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం భక్తులు పాల్గొని శ్రీ సిద్దేశ్వరుడికి మొక్కులు చెల్లించుకున్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు

నవతెలంగాణ-చెన్నారావుపేట

సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం బతుకమ్మ ఆడే ప్రదేశం వద్ద, మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేసే స్థలాలను గ్రామపంచాయతీ సిబ్బంది మంగ సాంబయ్య, మేకల కృష్ణ, కుసుమ సురేందర్, లింగయ్య, శ్రీను, రమేష్, వెంకటేష్ శుభ్రం చేశారు. రోడ్లకు ఇరువైపుల విద్యుత్ కాంతులతో అలంకరించారు.



కలెక్టర్‌ను కలిసిన దసరా ఉత్సవ సమితి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను సోమవారం కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. 38ఏండ్లుగాకాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ, రావణాసుర వధ దసరా ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఉత్సవ సమితి ప్రతినిధులు కలెక్టర్‌ను కోరారు. వినతిపై స్పందించిన కలెక్టర్ సత్య శారద ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి కన్వీనర్ భయ్యా స్వామి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత-భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజ్‌కుమార్, ప్రతినిధులు గోరంటాల మనోహర్, సిద్దోజు శ్రీనివాస్, సిలివేరు థామస్, దాసరి రాజేష్, ఓం ప్రకాష్ కొలారియ, కూచన రవీందర్, రామ యాదగిరి, సిద్ధం చంద్రశేఖర్, కేతిరి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

వాహనదారుడికి గాయాలు

నవతెలంగాణ-ఖానాపురం

వేగంగా వస్తున్న కారు ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం వరంగల్ పట్టణానికి చెందిన ఎండీ గౌస్‌పాషా తన కారులో వరంగల్ నుంచి మహబూబాబాద్‌కు వెళుతుండగా మండల కేంద్రం చివారులో పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు కాగా వైద్యం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు సమాచారం. వాహనదారుడు బుధరావుపేట గ్రామానికి చెందిన వాసిగా గుర్తించినట్లు తెలిపారు.

మహాఅన్నదానం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రిని పురస్కరించుకొని శివాలయంలో గల దుర్గామత వద్ద కాంగ్రెస్ జిల్లా నాయకులు రడం భరత్ ఆధ్వర్యంలో సోమవారం మహా న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రడం భరత్ మాట్లాడుతూ యువతలో భక్తిభావం, ఐకమత్యం పెంపొందించడానికి ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పేర్ల శ్రావణ్, బొంథాలు, బాలరాజు రంజిత్, ప్రవీణ్, విటల్, శివ పాల్గొన్నారు.



యువసేన యూత్ ఎన్నిక...

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో యువసేన యూత్ అధ్యక్షులుగా కూస రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా నల్ల గణేష్, కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా పెంతల రంజిత్, సలహాదారులుగా ఎరుకల ప్రశాంత్, అరిగెల ప్రవీణ్,సభ్యులుగా కూస రాజేష్, సింగి రెడ్డి సురేష్, పెంతల ప్రవీణ్, కొనుకటి అఖిల్,మైనాల సందీప్, పెండ్లి శ్రావణ్, పెండ్లి రఘువరన్‌లను ఎన్నుకున్నట్లు యూత్ సభ్యులు సోమవారం తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తండ్రి జగన్నాధ రావు జ్ఞాపకార్థంగా సోమవారం ఆయన విగ్రహం వద్ద గత ఏడాది మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పర్వతగిరి బస్ స్టేషన్ కంట్రోలర్ సెట్టుమల్ల వెంకటేశ్వర్లుతో నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా చాలెంజ్, జీవవైవిధ్య, మహానంది జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యలు కలిసి ఆ మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి ప్రాణవాయువు జీవులకు చెట్లే మూలాధారమని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం జరిగిందన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి)లో 2007-08 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం కాశిబుగ్గలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఎవరెవరు ఏం చేస్తున్నారో ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అభివృద్ధికి సాయం చేసేందుకు విద్యార్థులు ముందుకు వచ్చారు. అనంతరం తమకు విద్య బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, నెహ్రూ, రాజు, శ్రీనిధి, చంద్రశేఖర్, శ్రీమన్, నారాయణ, ఐలేశ్వర్, మహేశ్వరి, శార్వాణి, శేషావని, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



బతుకమ్మ పండుగకు భారీగా పెరిగిన నిత్యావసర ధరలు

సిండికేట్‌గా ఏర్పడిన హోల్ సేల్ వ్యాపారులు

మధ్యతరగతి వారు కొనలేని దుస్థితి

ధరల పెరుగుదలపై పట్టించుకోని ప్రభుత్వాలు

నవతెలంగాణ-వరంగల్

బతుకమ్మ పండుగకు ముందు రోజుల్లోనే నిత్యవసర సరుకుల ధరలతో పాటు పూలు, పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాల ధరలు సైతం ఆకాశానికి అంటుతున్నాయి. ఒకదానికంటే మరొకటి ధరల పెరగటంలో పోటీ పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకునే పండుగల్లో అన్నిటికంటే బతుకమ్మ దసరా పండుగ పెద్ద పండుగ రాష్ట్ర ప్రజలు చెప్పుకుంటారు. ఈ పండుగను ధనిక,పేద,మధ్యతరగతి కుటుంబాలు అనే తేడా లేకుండా పండుగను ఆర్భాటంగా జరుపుకుంటారు. ఈ తరుణంలో బియ్యం 70, కందిపప్పు 170, శనగ పప్పు 105, పెసర పప్పు 120, మినప పప్పు 150,పల్లీలు(వేరు శనగ) 130, ఉల్లి 50, రాగులు 60,సజ్జలు 60, వేరుశనగ నూనె 170, పామాయిల్ 120, పొద్దు తిరుగుడు నూనె 140, చింత పండు 140, పంచదార 42,బెల్లం 80, సంత్రాలు కిలోకు రూ.60 నుండి రూ.70 ధర పలుకుతుంది. ఈ క్రమంగా పెరిగిన నిత్య వసర ధరలను చూసి సాధారణమైన ప్రజలు కొనాలంటే గుండెల్లో దడ పుడుతుందని విచారం వ్యక్తం చేస్తున్నారు. హోల్ సేల్ వ్యాపారస్తులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి గోదాంలో భద్రపరచుకొని ధర పెరిగినప్పుడు గోదాముల నుండి సరుకులు బయటికి తీసి తమ వ్యక్తిగత లాభార్జనల కోసం అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. చివరకు చరవాణిలో రీచార్జి కూడా నిత్యావసర వస్తువుగా మారిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో రిచార్జీ నెలకు టారిఫ్ నెల రోజులకు రీఛార్జి చేస్తే ప్రస్తుతం 28రోజులకు మాత్రమే వర్తిస్తుంది.



కొండెక్కిన పూల ధర

తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ అంటేనే ప్రకృతిని పూజించే సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంది. ఈ ఏడాది అధిక వర్షాలు కురిసే సరికి పూల తోటలు నష్టపోయి పూల ధరలు ఆకాశానికి అంటుతున్నాయి. వరంగల్ జిల్లా వరినర ప్రాంతాల్లో రైతులు పూల తోటలు పండించేందుకు ముందుకు రాకపోయే సరికి వివిధ రాష్ట్రాల నుండి పూలను తెచ్చుకోవడంతో ధరలు మండి పోతున్నాయి. అందువల్ల పూలను కొనాలంటే మహిళలు ఒక్క అడుగు వెనక్కి వేస్తున్నట్లు తెలుస్తోంది.

మధ్యతరగతి కుటుంబంపై ఆర్థిక భారం

గతంలో దారిద్రరేఖకు దిగువ ఉన్న వారికి ప్రభుత్వం 9రకాల నిత్యవసర సరుకులు పౌరసరఫరాల దుకాణాల నుంచి పంపిణీ చేసేవారు. ప్రస్తుతం ఒక దొడ్డు బియ్యం తప్ప నిత్యవ సర సరుకులు అందించకపోయేసరికి పేదలు, మధ్యతరగతి ప్రజలు మార్కెట్లో నిత్యవసర సరుకులు కొనాలంటేనే జంకుతున్నారు. గతంలో పేదలకు ప్రతి నెలా నిత్యవసర సరుకులు రూ.3వేలకు వచ్చేవి. ప్రస్తుతం రూ.6వేలు కూడా సరిపోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

చౌక దుకాణాల ద్వారా సరుకులు అందించాలి :

(అప్పాజీ వాణి ఐద్వా నాయకురాలు)



సాధారణ మధ్యతరగతి కుటుంబానికి ప్రతి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు చౌక దుకాణాల ద్వారా అందించాలి. ధరల నియంత్రణపై కమిటీలను బలోపేతం చేయడంతో పాటు కలెక్టర్, పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అధిక ధరలను నియంత్రించాలి.

బీజేపీ ప్రభుత్వం అధిక ధరలను నియంత్రించాలి :

(నలిగంటి రత్నమాల ఐద్వా జిల్లా కార్యదర్శి)



బీజేపీ ఎన్నికల్లో గెలిస్తే నిత్యవసర సరుకుల ధరలను తగ్గిస్తామని చెప్పి, నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ చట్టాన్ని ఎత్తి వేసింది. అందువల్ల అడ్డు అదుపు లేకుండా ఉండడంతో ధరలు విపరీతంగా పెరిగాయి. దళారులు అధిక మొత్తంలో సరుకులు కొనుగోలు చేసి, మార్కెట్లో సరుకులు లేని లోటు సృష్టిస్తున్నారు. దీనికి ప్రభుత్వం దళారులకు వత్తాసు పలుకుతున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అధిక ధరలను నియంత్రించాలి.

జ్యోతిరావు ఫూలే ఆశయాలను కొనసాగించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని చింతనెక్కొండలో సోమవారం హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాటిక మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావుపూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం నిర్మాణంలో భాగంగా అంటరానితనాన్ని రూపు మాపుటకు, వితంతు మహిళల అభ్యున్నతికి, పునర్వివాహాలకు, సాంఘిక సమానత్వం కోసం అనేక పోరాటాలు చేశారు. స్త్రీ విద్యకు ప్రాధాన్యత ఇచ్చి దళిత మహిళలకు, బాలికలకు పలు పాఠశాలలు నెలకొల్పారన్నారు. ఆయనను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సొసైటీ ఛైర్మన్ గొర్రె దేవేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, గటిక అజయ్‌కుమార్, తహసిల్దార్ టి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ రాంచందర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, బోనాల సాంబయ్య, నరసింహులు, సిపిఐ రాష్ట్ర నాయకులు పంజాల రమేష్,కళా బృందం గిద్దె రాంనర్సయ్య, బొమ్మెర రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్, బీజేపీలకు లేదు

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు లేదని, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మండల అధ్యక్షులు ఎండి చాంద్‌పాషా ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కిసాన్ కాంగ్రెస్ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ హాజరై మాట్లాడారు. గత పదేండ్ల నుండి ఏ ఒక్క రైతుకు కూడా రైతు రుణమాఫీ చేయని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు నేడు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ కోసం ముక్కి మూలిగిన బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎనిమిది నెలల్లో రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. పారిశ్రామిక వేత్తలకు 14 లక్షల కోట్లను మాఫీ చేసిన బీజేపీ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మాత్రం రుణమాఫీ ఎందుకు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.పీఎం కిసాన్ ద్వారా 2000 రూపాయలు ఇస్తున్నాం అని చెప్పే బీజేపీ నాయకులు ఎంతమందికి పీఎం కిసాన్ పథకం అందుతుందో చెప్పాలన్నారు.ఆదాని, అంబానీ లాంటి వాళ్లకు మాత్రం లక్షల కోట్ల రుణాలు మాఫీ చేయొచ్చు కానీ,రైతులకు మాత్రం పంట రుణమాఫీ చేయరా అని ప్రశ్నించారు. పదేండ్ల అధికారంలో బిఆర్ఎస్ పార్టీ కానీ, బీజేపీ పార్టీ కానీ వర్షాల వల్ల నష్టపోయిన రైతుకు నష్టపరిహారం కూడా అందించనీ పార్టీలు నేడు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనేటి శ్యామ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.



అక్రమ పట్టాను వెంటనే రద్దు చేయాలి

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన లింగగిరి గ్రామస్తులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన సముద్రాల సుదర్శనాచార్యులు అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేయాలని లింగగిరి గ్రామ మాజీ సర్పంచ్‌లు మాదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, మాదారపు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ పరకాల లక్ష్మీ రాజన్నలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే గ్రామానికి చెందిన సుదర్శనాచార్యులకు కేవలం 18గుంటల భూమి మాత్రమే ఉందన్నారు. కానీ సర్వే నెంబర్లు 302/1/3, 305/1, 305/2, 305/3, 305/4, 305/5, 311/1, 311/2 లలో గ్రామానికి చెందిన కొంతమంది రైతుల భూమిని (ఖాతా నెంబర్ 700) అక్రమంగా సుమారు 4 ఎకరాల 9 గుంటల భూమిని పట్టా చేసుకున్నాడన్నారు. అందులో బతుకమ్మ ఆట స్థలం కూడా ఉందని తెలిపారు. ఆ భూమిని వేరే వారికి అమ్మకానికి పెట్టాడన్నారు. వెంటనే పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్లం సాగర్, బూడిద వెంకన్న, అనుముల శ్రీనివాస్, దాసరి అశోక్, చిందం కుమార్, మేడబోయిన కుమారస్వామి, చీకటి చిన్న రాజు, పెద్ద రాజు, సాధబోయిన అశోక్, అంబాల శ్రీనివాస్, మాదారపు మనోహర్, రామ్ చంద్రు, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ తండాలో చండీదేవికి పూజలు

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండతండాలో సోమవారం దుర్గా అమ్మ వారిని చండికా దేవి రూపంలో అలంకరించి భక్తులు పూజలు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవ మండపంలో ఐదో రోజు దుర్గ అమ్మవారిని చండీ దేవిగా కొలిచారు. వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భవాని మాలదారులు శ్రీకాంత్, రవికుమార్, మహేష్ దంపతులు శ్రీమాన్, రమేష్ లు పూజలు చేసారు. నెక్కొండలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో మహా చండీ హెూమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బె జ్జంకి వెంకటేశ్వర్లు దంపతులు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మరబోయన రమేష్ దంపతులు, ఎడ్ల వెంకన్న, బెజ్జంకి శ్రీనివాస్, లైసెట్టి వినయ్, దేవనబోయిన విజేందర్ దంపతులు హెూమంలో పాల్గొన్నారు.



నెక్కొండలో లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనం

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు సోమవారం లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఐదవ రోజున ఉదయం అమ్మవారిని లలిత త్రిపుర సుందరి రూపంలో కొలిచినట్లు ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి తెలిపారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన నిత్య పూజలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్, కొత్తకొండ గణేష్, భవాని మాలధారులు దుగ్యాల నిఖిల్, అయిల ఆదిత్య, గుండం ప్రశాంత్, విగ్రహ దాతలు మార్త రాజు రజిత, చల్ల ధర్మారెడ్డిరమాదేవి, కుడికాల రఘువీర్-శ్రీలేఖ ,ఐల విజయసరస్వతి దంపతులు, కళ్యాణి, అనిత పాల్గొన్నారు.

చేపల వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీ

నవతెలంగాణ గీసుగొండ

పెంటలో పోయే చేపల వ్యర్థాన్ని సేంద్రియ ఎరువుగా తయారు చేసి ముదిరాజులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ ప్రయోగాన్ని చేశామని తెలంగాణ ఫిషరీ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పిట్టల రవీందర్ అన్నారు. వరంగల్ మహానగర పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో గల 16మత్స్యకారుల సంఘాల ద్వారా ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో చేపల వ్యర్థాలతో సేంద్రియ ఎరువుల తయారీ పై ప్రయోగాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా రవీందర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ సాహసాన్ని గొర్రెకుంట సంఘాలు చేశాయని అన్నారు. చేపల వ్యర్థాలు అంటేనే పనికిరాని అవి దుర్వాసన కలిగినవని అభిప్రాయం ఉంటుందని, అలాంటి దుర్వాసన గలిగిన వ్యర్థాలను పంట పొలాలకు ఉపయోగించే సేంద్రియ ఎరువులుగా మార్చుకోవచ్చని ఆయన తెలిపారు. గొర్రెకుంట గ్రామం మత్స్యకార సంఘాలు మొక్కవోని దీక్షతో 45రోజుల పాటు చేపల వ్యర్థాలతో చేసిన ప్రయోగంలో వీరి పాత్ర గొప్పదని కొనియాడారు. ఈ ప్రయోగం ద్వారా భవిష్యత్ తరాల ముదిరాజులు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరావు జిల్లా అధ్యక్షులు సోమన్న,కందుల కళావతి తదితరులు పాల్గొన్నారు.



లింగంపల్లిని నూతన జీపీగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ పరిధిలోని లింగంపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు. 2018 నూతన పంచాయతీ చట్టం ప్రకారం 500 వందల జనాభా గల లింగంపల్లిని ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోగ్య ఉప కేంద్రం, గ్రంథాలయం, వెటర్నరీ ఆస్పత్రి తదితర ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో లేకుండా దూరంగా ఉండటం వల్ల పలు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. 900జనాభా కలిగిన నేపథ్యంలో పరిగణలోకి తీసుకుని నూతన జీపీగా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరిగేల రామకృష్ణ, మాసాని రవీందర్, భాస్కర్, సుధాకర్, కమల హాసన్, చిర్ర మహేందర్, స్వామి, ప్రభాకర్, సత్యానందం, రాజు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్‌తో పాటు పలువురు సోమవారం మండలంలోని చింతనెక్కొండలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి దేవేందర్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడారు. ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్‌రావు, గురువారావు, రాంచందర్‌రావు, చలపతిరావు, రతన్‌రావు, కిషన్ నాయక్, మాసాని సువర్ణ, యాకూబ్ పాల్గొన్నారు.



మచ్చాపురంలో ఇద్దరికీ ఎంబీబీఎస్ సీట్లు

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మచ్చాపురం గ్రామానికి చెందిన బోడకుంట్ల మల్లేశం వినోద దంపతుల కుమారుడు నవీన్, నమిండ్ల రవి సునీత కుమార్తె సుష్మ స్వరాజ్ ఇరువురు ఎంబిబిఎస్ సీట్లు సంపాదించారు. బోడకుంట్ల నవీన్ 3331ర్యాంక్ సాధించగా, నమిండ్ల సుష్మ స్వరాజ్ కి 7067వ ర్యాంక్ వచ్చింది. ఇరువురు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంతో గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.మచ్చాపురం గ్రామస్తులు ప్రముఖ న్యూరో సర్జన్ బోడకుంట్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ ప్రకాష్, నాగరాజు, రవికుమార్, రమేష్ ,రాజలింగం రవీందర్ ప్రవీణ్ మహేందర్, శ్రీనివాసరావు,పెద్దిరాజు, శ్రీకాంత్ ఇరువురిని అభినందించారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | అక్టోబర్ 08, 2024 | www.navatelangana.com

ఆరుగ్యారంటీలను అమలు చేయాలి

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ -దంతాలపల్లి



సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో దంతాలపల్లి మండల తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా లింగన్న మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా నేటికి కూడా 6 గ్యారెంటీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ఈ మధ్యకాలంలో సంభవించినటువంటి వర్షాలకు తెగిన చెరువులు, కుంటలు, రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. కేవలం ఉచిత బస్సు పేరుతోనే ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను నీరు గారుస్తుందని, తక్షణమే 6 గ్యారంటీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఊడుగుల పెద్ద లింగన్న, అనిల్, వల్లపు సాయిలు, నగరబోయిన సంపత్, నాగలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి వామపక్షాల నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహ సీల్దార్ కార్యాలయం ఎదుట భారీ నిరసన ఆందోళన నిర్వహించారు. ప్రపంచ శాంతి కోసం కృషి చేద్దామని నిరసన ఆందోళనలో వాపక్ష పార్టీల నేతలు బి.అజయ్ సారధి రెడ్డి, హెచ్.లింగ్యా నాయక్, సమ్మెట రాజమౌళి, గుజ్జు దేవేందర్, జగ్గన్నలు అన్నారు. మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐ, సీపీఐ(ఎం), సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ భారీ నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, సామ పాపయ్య బిళ్ళకుంటి సూర్యం, శివారపు శ్రీధర్, బానోతు వెంకన్న, చింతకుంట్ల వెంకన్న పర్వత కోటేష్, ఎండి జబ్బార్, కె.దాసు, రమేష్, మాలోతు రవీందర్, ఎండీ.మహమూద్, కల్పన నాగరాజు సూర్నిపాక, అశ్విని, మునిత రాగం మల్లయ్య, తండా శ్రీనాథ్, గాదం శ్యాంప్రసాద్‌యాదవ్, నక్క నాగార్జున, తోట రమేష్, మునికుంట్ల రాజు, వరికుప్పల వెంకన్న, ఎలేంద్ర శ్రీజ, అశ్విని, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

వట్టం ఉపేందర్‌కు మంత్రి సతీక్క పరామర్శ

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలోని గోపా లపురం గ్రామంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్య క్షులు వట్టం ఉపేందర్ మాతృమూర్తి ఇటీ వలే అనారోగ్యంతో స్వర్గస్తు లైనారు. సోమ వారం వారి దశదినకర్మ కార్యక్ర మంలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సతీక్క వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, భానోత్ రూప్సింగ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి, జంపయ్య ఎక్స్ వైస్ ఎంపీపీ మల్లెల రణధీర్, మాజీ సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, మాజీ సర్పంచ్, గుమ్మడి సమ్మయ్య టౌన్ అధ్యక్షులు, వెలుదండి వేణు, హలవత్ సాలుకి సురేష్, బొల్లు రమేష్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సోలం వెంకన్న, వజ్జ వెంకటలక్ష్మి సురేందర్, శతకోటి మల్లేష్, బుర్కా పుష్పలత నరేందర్, ప్రశాంత్ రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు, నోమల ప్రశాంత్ యాదవ్, పాకాల యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డి కోలుకోవాలని తండా రవియాదవ్ మోకాళ్ళ ప్రదక్షణ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఇటీవలే తొర్రూరు మండల కేంద్రంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక ఒక్కసారిగా కూలడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి కాలు విరిగి బలమైన గాయాలు కావడంతో హైదరాబాదులో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని, ప్రజల్లోకి వచ్చి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తండా రవియాదవ్ సోమవారం పాలకుర్తిలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని 365 మెట్లపై మోకాళ్ళతో నడిచి సోమన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా తండా రవి యాదవ్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అమెరికా లో విలాసవంతమైన జీవితం వదిలి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గత ఎన్నికల్లో పోటీ చేసి తనకు వీలు కాకుండా తనక కోడల్ని నిలబెట్టి గెలిపించి ప్రజలకు సేవ చేస్తున్న అనుమాండ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని ఈ పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ఝాన్సీరెడ్డి పై ఉండాలని మోకాళ్లతో గుడిమెట్లు ఎక్కి ప్రదక్షిణ చేసి పూజలు నిర్వహించానన్నారు

తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ



నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ సాంప్రదాయ పండుగైన బతుకమ్మ పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం బతుకమ్మ చీరలను ఎస్సై జీనత్ కుమార్, ఎంపీడీవో మంగమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సాంప్రదాయంగా జరుపుకుంటున్న బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా చీరలను పంపిణీ చేసిందని చెప్పారు. బతుకమ్మ పండుగ ఉత్సవాలలో మహి ళలు ఉచితంగా పంపిణీ చేసిన చీరలను ధరించి బతుకమ్మ సంబురాలలో పాల్గోనాలని మహిళలను కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, ఎపీఎం నరేందర్, ఆర్ ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, ఐకెపీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి

మండలంలో ఉన్న ప్రతి మహిళకు,18 సం వత్సరాలు నిండిన యువతులకు ప్రభుత్వం ఉచి తంగా పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందు నూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల వ్యా ప్తంగా సుమారుగా 12 వేల మంది మహిళలు ఉండగా కేవలం 5 వేల చీరలు మాత్రమే వచ్చాయని అధికారులు చెప్పుతున్నారని, మిగతా చీరలను ప్రభుత్వం తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

నిషేధిత మందులు అమ్మితే కఠిన చర్యలు

ఎడీఎ వి.విజయ్ చంద్ర

ఫెస్టిసైడ్ షాపుల్లో తనిఖీలు

నవతెలంగాణ-మరిపెడ



ప్రభుత్వం ఇప్పటికే కొన్ని మందులను నిషేధించిందని వాటిని ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ ఎడీఎ వి.విజయచంద్ర అన్నారు. సోమవారం మండలంలోని తానంచెర్ల, ఎల్లంపేట తదితర గ్రామాలలో ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ , సీడ్స్ షాపులలో వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. చాలామంది డీలర్ల దగ్గర పీసీలు, ఎరువుల ఓ ఫార్మస్ లేవని లేనివారి డీలర్లకు స్టాఫ్ సేల్ నోటీస్ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య వీరా సింగ్, ఏఈఓలు తదితరులు ఉన్నారు.

స్నేహానికి గుర్తుగా జ్ఞాపికలు అందజేసిన మిత్రులు


నవతెలంగాణ-కొత్తగూడ



మండలం లోని కార్లాయి గ్రామానికి చెందిన పొడుగు ప్రేమ్ సాగర్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. స్నేహానికి గుర్తుగా.బాల్య మిత్రులు ప్రేమ్ సాగర్ చిత్రంతో కూడిన ఫొటోతో పాటు కర్మ కార్యకార్యక్రమాలకు వచ్చిన బంధువులకు అన్ని దగ్గర ఉండి చేసి ప్లేట్స్ అందజేశారు. స్నేహం ఓ మధురమైన అనుభూతి దీనికి వయసుతో నిమిత్తం లేకుండా ఆటపాటలాడే బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు అందరిలో ఉంటుందని ప్రేమ్‌సాగర్ బాల్య మిత్రులు నిరూపించారని కార్యక్రమంలో పాల్గొన్న బంధుమిత్రులు వారి సేవలను కొనియాడి ప్రశంసించారు.

పరవళ్ళు తొక్కుతున్న భీముని పాదం జలపాతం

నవతెలంగాణ-గూడూరు



భీముని పాదం జలపాతం పరవళ్ళు తొక్కుతుంది. సోమవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి జలపాతం వద్ద వరద ఉధృత పెరగడంతో భీముని పాదం జలపాతం పరవళ్ల తొక్కుతుంది. సందర్శకుల సందడి పెరిగింది.

కారు ద్విచకవ్రాహనం ఢీ..

వృద్ధురాలికి తీవ్రగాయాలు.. పరిస్థితి విషమం..

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో నెలకొంది. తొర్రూర్ మండలం మడిపల్లి శివారు సోమవార కుంట తండా వద్ద ద్విచక్ర వాహనంపై తన మనవడితో వెళ్తున్న క్రమంలో కారు ఢీకొనడంతో చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు సాయమ్మ(75)కు తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు గుర్తించి 108కు సమాచారం ఇవ్వగా సిబ్బంది సకాలంలో స్పందించి వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు, ప్రస్తుతం సాయమ్మ పరిస్థితి విషమంగా ఉంది.



జాతీయ స్థాయిలో శ్రీ వేకవర్ధిని పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

తెలంగాణ ఫ్లైబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 6వ తేదీ వరకు హన్మకొండ జిల్లా పెంబర్తిలో జరిగిన జాతీయస్థాయి ఫ్లైబాల్ పోటీలలో శ్రీవివేకవర్ధిని పాఠశాల విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు తరఫున పాఠశాల విద్యార్థులు జి.ఆదర్శ్, పి.అయ్యప్ప, ఎస్.యశ్వంత్, ఎం.అజయ్‌లు పాల్గొని జాతీయస్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్ర బాలికల జట్టుకు పాఠశాలకు చెందిన జి.మంజుల సారథ్యం వహించడమే కాకుండా విద్యార్థినులు జి.ఐశ్వర్య, వి.సింధు, జె.రాజేశ్వరిలు పాల్గొని జాతీయస్థాయిలో తృతీయ స్థానం పొందినట్లు యాకాంతంగౌడ్ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను పిఈటి డెక్క లక్ష్మీనారాయణను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ

50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-గూడూరు



గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం గ్రామనికి చెందిన బందెల యమున ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రసమల్లై యాకయ్య, గూడూరు మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్, జిల్లా మైనార్టీ కార్యదర్శి రసూల్, గూడూరు టౌన్ యూత్ ప్రెసిడెంట్ వల్లపు నాగరాజు, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి సూరా గంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రూప్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ వాంకుడు శ్రీనివాస్, మాజీ వార్డ్ నెంబర్ వాంకుడోత్ రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుర్ర జోగులు, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి హుస్సేన్, యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితులు పాల్గొన్నారు.